# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 29, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



ప్రభాతవార్త, సూర్యాపేట : మోతె మండలం జాతీయ రహదారిపై ఆటోను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటనలో ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. జరిగిన ప్రమాదంపై నలుగురు చనిపోగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా హైద్రాబాద్‌కు మెరుగైన వైద్యం కోసం పంపించడం జరిగిందని, మరో ఆరుగురికి ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవాలందించాలని అందుతున్న వైద్యసేవలు, వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం



- నలుగురు మహిళా కూలీలు మృతి
- గ్రామంలో అలుముకున్న విషాధఛాయలు
- గాయపడ్డ వారిని పరామర్శించి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ



ప్రభాతవార్త సూర్యాపేట/ మోతె : రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. నిత్యం ఏదో ఒక కూలీపనికి వెళ్తేనే కుటుంబాలు గడుస్తాయి. గ్రామాల్లో పనులు దొరకక పక్కా గ్రామాలు, మండలాలకు పనుల కోసం ఎంతోమంది కూలీలు నిత్యం వెళ్ళి వస్తున్నారు. కుటుంబాలను పోషించుకోవాలంటే ఏదో ఒక పనిచేసుకోక తప్పడం లేదు. రోజు వెళ్ళివచ్చినట్లుగానే కూలీ పని నిమిత్తం ఆటోలో వెళ్తున్న పలువురు కూలీలను మృతువు కబలించిన సంఘటన మోతె మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. జరిగిన ఘోరరోడ్డు ప్రమాదం సంఘటన చూపరులను విషాధంలో ముంచెత్తింది. మరో 10 నిమిషాల్లో కూలీపని చేసే చోటుకు వెళ్ళనున్నారు. ఈ లోపే మృత్యువాత పడ్డారు. సంఘటన పూర్వపరాలు ఇలా ఉన్నాయి ..

2లో...

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

- 8962 మంది విద్యార్థులు హాజరు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డీఐఈవో
- సకాలంలో కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- సీసీ కెమెరాల నిఘాల పరీక్షల నిర్వహణ

ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షను పకడ్బందీగా నిర్వహించారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. సూర్యాపేట జిల్లాలో 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా విద్యుత్, త్రాగునీరు, వైద్యసౌకర్యాన్ని కల్పించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగింది. సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడిపారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించమని అధికారులు ఆదేశించడంతో విద్యార్థులు సకాలంలోనే కేంద్రాలకు చేరుకున్నారు.

2లో...



# నీళ్ల కోసం నిరీక్షణ

- అడుగంటిన బావులతో అన్నదాతకు కన్నీళ్లు
- నెర్రలు బారిన వరి పంటపొలాలు
- సాగునీరు అందక వరి పంట ఎండు ముఖం
- అప్పులు చేసి బోర్లు వేసిన రాని చుక్క నీరు
- నష్ట పరిహారం అందించాలని రైతుల వేడుకోలు
- అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు



దేవరకొండ, ప్రభాతవార్త: గతేడాది ఓ మోస్తరు వర్షాలు కురవడం వల్ల బోర్లలో నీరు వస్తుండటంతో రైతులు సంబరపడ్డారు. ఆ నీటిని నమ్ముకొని హడావిడిగా యాసింగి పంటలు సాగు చేశారు. వారి ఆశలు కొద్ది రోజులు కూడా నిలువలేదు. మోటార్ స్విచ్ ఆన్ చేయగానే పైపు నిండా నీరువచ్చి ఉన్నట్టుండి ఆగిపోతుండటంతో రైతు గుండె వేగం పెరిగింది. మోటార్ కాలిపోతుందేమోనని స్విచ్ ఆఫ్ చేసి కాసేపాగి మళ్లి ఆన్ చేయడం ఇలా కొద్ది రోజులుగా ఆ కాసిన్ని నీళ్లకూడా రాకపోవడంతో పచ్చని వరి పంట చేలు కళ్లముందే ఎండుతుంటే రైతుగుండె వేధనకు గురికావడంతో ఏంచేయాలో తెలియక ఎలాగైనా పంటను కాపాడాలని అప్పుచేసి మళ్లి పంట పొలాలలో బోర్లు వేయడంతో గుక్కెడు నీరు రావడంలేదు.

2లో...

# ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి



ఖమ్మం - సూర్యాపేట 365 జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళా కూలీలు మృతిచెందగా మరో 8 మంది గాయపడ్డారు. మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలో క్రాస్ చేస్తున్న క్రమంలో కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీ కొట్టడంతో ముగ్గురు మహిళా కూలీలు అక్కడిక్కడే మృతిచెందారు. గాయపడ్డ వారిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరో మహిళా కూలీ మృతిచెందారు. మిగిలిన 8 మంది కూలీలు గాయపడగా వైద్యం అందిస్తున్నారు. 12 మంది కూలీలతో ఆటో సూర్యాపేట జిల్లా మునగాల మండలం రామసముద్రం నుండి మోతె మండలం హుస్సేన్‌బాద్ గ్రామానికి వెళ్తుంది. సదరు కూలీలంతా మిరప చేన్‌లో పని చేసేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో అటుగా వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టడంతో అక్కడిక్కడే ముగ్గురు మహిళా కూలీలు మృతిచెందారు. రామసముద్రం గ్రామానికి చెందిన చెవుల నారాయణమ్మ (56), కందుల నాగమ్మ (65), రెమిడాల సౌభాగ్యమ్మ (75), పోకల అనసూర్య (65) మృతిచెందారు. ఒకే గ్రామానికి చెందిన నలుగురు మహిళా కూలీలు మృతిచెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు, బంధువులు, హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. జరిగిన సంఘటనను చూసి కలత చెంది బోరున విలపించారు. బంధువుల ఆక్రంధనలు మిన్నంటాయి. ఇలాంటి పరిస్థితి జరుగుతుందని ఊహించలేదని, కంటతడి పెట్టారు. మునగాల మండల వ్యాప్తంగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కొద్ది సేపట్లోనే జిల్లా వ్యాప్తంగా దావాణంలా వ్యాపించింది. సమాచారం తెలుసుకున్న కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, మోతె ఎస్సై యాదవేందర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాయపడ్డ వారిని హుటాహుటిన సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కలెక్టర్ ఎస్.వెంకటరావు, జిల్లా ఎస్పీ రాహూల్‌హెగ్డే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. మోతె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బస్సు ప్రమాదంలో చనిపోయిన వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని, తీవ్రంగా గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు. మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.30లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. గాయపడ్డ వారికి రూ.1లక్ష చొప్పున ఆర్ధిక అందించాలని కోరారు. భవిష్యత్తులో













ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రంలో కూడా విద్యార్థులు ఆలస్యంగా వచ్చిన దాఖలాలు కనిపించలేదు. జిల్లాలోని 32 పరీక్షా కేంద్రాల్లో జనరల్ కోర్సుల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 7857 మంది విద్యార్థులకు గాను 7423 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 434 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి జానపాటి కృష్ణయ్య తెలిపారు. వృత్తివిద్యా కోర్సుల్లో 1,829 మందికి గాను 1,539 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా .. 290 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. మొత్తంగా జనరల్, వృత్తి విద్యా కోర్సుల్లో 9,686 మంది విద్యార్థులకు గాను 8962 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. జనరల్ కోర్సుల్లో 7423 మంది వృత్తివిద్యాకోర్సుల్లో 1535 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు పేర్కొన్నారు. ఎలాంటి మాస్ కాపింగ్ జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, డీఈసీ సభ్యులు, పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. డీఐఈవో కృష్ణయ్య సూర్యాపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్



కళాశాల, సాంఘిక సంక్షేమ గురుకుల చివ్వెంల కళాశాల, మరికొన్ని కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరు శాతం తదితర అంశాలను ఛీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు కల్పించారా అనే విషయంపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించారు. గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రథమం సంవత్సరం తెలుగు ప్రశ్నాపత్రంలో ఎలాంటి తప్పులు దొర్లలేదు.



ఇంటర్‌బోర్డు అధికారులు చెప్పినట్లుగానే ప్రశ్నాపత్రాలలో తప్పులు లేకుండా తయారు చేసి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఎలాంటి మాస్ కాపింయింగ్ కేసులు నమోదు కాలేదు. విద్యార్థులు ఏ కేంద్రంలో కూడా డిబార్ కాలేదు. నేడు ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# నీళ్ల కోసం నిరీక్షణ



మొదటి పేజీ తరువాయి

దేవరకొండ మండలం కాచారం గ్రామంలో రోజురోజుకూ ఎండిపోతున్న పంటలతో రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది.గ్రామంలో ముదిగొండ ప్రభాకర్ అనే రైతు గత సంవత్సరంలో మొదటిగా 200ఫీట్లులోతు ఒక బోరు వేయడంతో నీళ్లు బాగానే వచ్చాయి.వెంటనే మోటార్ బిగించి తనకున్న ఎకరం 5 గుంటల్లో వరి పంట సాగు చేశాడు.దీంతో పంట చేతికి వచ్చింది.తిరిగి ఈ సంవత్సరం కూడా వరిపంట వేయడంతో కలుపుతీసే దశలో బోరుబావిలో నీరు అడుగంటి పూర్తిగా ఎండిపోయింది. నెర్రెలుబారిన వరి పంటను చూసి తట్టుకోలేక పోయాడు.ఎలాగైనా పంటను కాపాడాలని అదే బోరు బావిలో అందనంగా మరో 200వందల ఫీట్లు వేయడంతో పౌడర్ తప్ప చుక్కనీరు రాలేదు. అదే పొలంలో మరోచోట 410 ఫీట్ల లోతు బోరు వేశాడు. అక్కడకూడా తెల్లటి పౌడర్ తప్ప చుక్క నీరు రాలేదు.ఎన్నో ఆశలతో సాగు చేసిన వరి పంట చేతికి అందక రైతు వేధనకు గురయ్యాడు.రూ.2లక్షల 40వేల అప్పు కావడంతో రైతు కావడంతో రైతు కన్నీటిపర్యంతం అయ్యాడు.రైతు ముదిగొండ ప్రభాకర్ ఎంత ప్రయత్నం చేసినా చివరికి వరి పంట ఎండిపోయి పశువులకు మేతగా మారింది.ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది పాతాళగంగ ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయిన రైతుకుమాత్రం అప్పు పెరిగిపోయి దు:ఖాన్ని తెచ్చిపెట్టింది. ప్రభుత్వం ఆదుకొని నష్ట పరిహారం అందించాలని వేడుకుంటున్నారు. ఇలాగే నియోజకవర్గంలో పలు గ్రామాలలో రైతులు వారి పంటలు ఎండిపోవడంతో పంటను కాపాడుకునేందుకు అప్పులు చేసి కొత్తగా బోర్లు వేయిస్తూ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం ఇవ్వని దుస్థితి నెలకొన్నది. దీంతో పంటలను ఎలా కాపాడుకోవాలో అర్థం కాక ఆంధోళన చెందుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటబీమా పథకాలు తీసుకొస్తున్నప్పటికీ అధికారులు మాత్రం రైతులకు అవగాహన కల్పించి బీమా చేయించలేకపోతున్నారు. బానుడి ప్రతాపం మొదలవుతున్న సమయంలోనే ఈ పరిస్థితి ఉంటే ముందు ఎలాంటి పరిస్థితిలు ఎదుర్కొనాలో అంటూ రైతులు వేధనకు గురవుతున్నారు. ప్రస్తుతం రైతులు సాహసం చేసి బోరు వేసినా నీరు వస్తుందో లేదో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.చేతికొచ్చే సమయంలో పంటలు ఎండిపోతుండటంతో తీవ్ర నష్టం కలుగుతుందని రైతులు లబోదిబోమంటున్నారు.

### బోర్లకు పంట పెట్టుబడికి రూ.2.40లక్షలు అప్పుచేశా: ముదిగొండ ప్రభాకర్,రైతు

ఎకరం 5 గుంటలలో వరి పంట వేశా.పుష్కలంగా నీరు ఉందన్న ఆశతో సాగు చేస్తే ప్రస్తుతం ఎండిపోయింది.రూ.2లక్షలు ఖర్చు చేసి బోర్లు వేశాను. అప్పులు చేసి 2 బోర్లు వేయిసేనత చుక్క నీరు రాలేదు.అలాగే రూ.40వేలు అప్పు చేసి సాగు చేసిన పంట ఎండిపోతుండటంతో ఏం చేయాలో తోచడంలేదు.ప్రభుత్వం ఆదుకుని న్యాయం చేయాలని కోరుతున్నాను.



## ఎమ్మెల్యే కుంభంకు కల్యాణోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



బీబీనగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం మహా దేవపురం గ్రామంలోని అక్కన్న మాదన్న దేవాలయాలు శ్రీ రుక్మిణీ సత త్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి, ఉమామహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, కమిటీ సభ్యులు కావడపు శివారెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నాగేష్, మునిగాల కొండలు, దేవరకొండ వేణుగోపాల్, గాండ్ల రమేష్, ఎలిమినేటి స్వామిరెడ్డి, దండెం వెంకటేశం, వెంగళ భూపాల్‌రెడ్డి, మునిగాల కృష్ణ, భాస్కర్‌రెడ్డి, సత్తిరెడ్డి, రుద్రం వెంకటేశం తదితరులున్నారు. అనంతరం ఆలయం ముందు రూ. 20 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటా వెలుగులే

### వైస్‌ఎంపిపి అనంత వీణ లింగస్వామిగౌడ్

**మునుగోడు, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**



మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలతో ప్రతి ఇంట గృహ జ్యోతి కాంతులతో వెలుగులు నింపుతూ ప్రతి మహిళకు ఆర్థిక శక్తిని భరోసాను కల్పిస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటా వెలుగులేనని మండల వైస్‌ఎంపిపి అనంత వీణ లింగస్వామిగౌడ్ బుధవారం మండల కేంద్రంలో ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలుచేస్తామని హామి ఇచ్చిందిని, ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగానే తాజాగా 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను లాంచనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, తెల్లరెషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వర్తిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనే ధ్యేయంగా పని చేస్తూ ప్రగతి పథంవైపు అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమలు రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నల్లగొండ ఉమ్మడి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిల సారధ్యంలో ఇచ్చిన హామీలు నెరవేస్తున్నందున మునుగోడు ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవంతంగా విజయసంకల్పయాత్ర



**గార్ల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:**

భారతీయ జనతాపార్టి ఆద్వర్యంలో నిర్వహి స్తున్న విజయసంకల్ప యాత్ర గార్ల మండలంలో విజయవ ంతగా ముగిసింది. బుధవారం మండల కేంద్రం మీదుగా సాగిన విజయసంకల్ప యాత్రలో భాగంగా మండల పార్టి ఆద్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాన పురవీధులగుండా సాగిన యాత్ర నెహ్రూసెంటర్‌కు చేరుంది. ఈసందర్బంగా క్రమశిక్షణ కమిటి చైర్మన్ కాకతీయ భద్రాద్రి క్లస్టర్ ఇన్‌చార్జి మారుతినేని ధర్మారావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల బ్రహ్మేంద్రరెడ్డి, పార్లమెంట్ కన్వినర్ ముసుగు శ్రీనివాస్, యాత్ర ప్రముఖులు శ్రీనివాసరెడ్డి, జిల్లా అద్యక్షులు యలమంచలి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు యాపసీతయ్య, నియోజకవర్గ కన్వినర్ బాలగాని గోపికృష్ణ ముఖ్యులుగా పాల్గొని మండల అద్యక్షులు జశ్వంత్ ఠాకూర్, రాష్ట్రమైనార్టి మోర్చా అద్యక్షులు రావూక విమల్‌కుమార్, నాయకులతో కలిసి పార్టి జెండాగద్దెను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు జశ్వంత్ ఠాకూర్, రాష్ట్రమైనార్టి మోర్చా అద్యక్షులు రావూక విమల్‌కుమార్, జిల్లా మైనార్టి మహిళా మోర్చా అద్యక్షులు గుండెబోయిన నాగమణి, నాయకులు అజ్మీరరాము, తోడేటి నాగరాజు, జంపాలశ్రీను, వెంగలి బుచ్చిబాబు, దేవా, గణేష్, నరేష్, చిరంజీవి, వీరస్వామి, వీర్యానాయక్, పిచ్చయ్య, హరి, తదితరులున్నారు.

## ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం

***గార్ల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:***

కాంగ్రెస్ పార్టిని నమ్ముకొని గెలిపించి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మాటత ప్పకుండా, మడిమే తిప్పకుండా నెవేర్చి రాష్ట్రప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి అన్నారు. హామీ ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాలలో గృహజ్యోతి, గృహలక్ష్మీ పథకాలను రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంబించిన సందర్బంగా స్థానిక మండల పార్టి కార్యాలయంలో సోనియాగాంధి చిత్రపటానికి జడ్పిటిసి జాటోత్ జాన్సిలక్ష్మీ, శంషాద్‌బేగం, నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు 10లక్షల ఆరోగ్యభీమా పథకం, ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణం పథకాలను ప్రభుత్వం ఏర్పడగానే ప్రారంభించి ఇంధిరమ్మరాజ్యం మంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని తీరుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరూపించారన్నారు. దశలవారిగా ఆరుగ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, నాయకులు కోలాకుమార్‌గౌడ్, మాన్‌సింగ్, పల్లానర్స య్య, పిల్లలమర్రి వీరస్వామి, మాళోత్ కిషన్, భూక్యరాంకుమార్, ఏసుమల్ల రాజశేఖర్, మోహన్‌నాయక్, చిన్ని, బొడ్డు నరసింహారావు, తదితరులున్నారు.



## మంత్రి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**గార్ల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:**

రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఖమ్మం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మండల కాంగ్రెస్‌పార్టి సీనియర్‌నాయకులు, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా నాయకులు మంత్రి శ్రీనివాసరెడ్డికి పుష్పగుచాలు అందించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా మండల ప్రధానసమస్యలు, ప్రజాసమస్యలను మంత్రి దృషికి తీసుకెళ్ళి వివరించినట్లు, ఈవిషయమై సానుకూలంగా స్పందించి మండల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాక మండలానికి అండగా ఉంటానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డిని, జిల్లా అద్యక్షులు దుర్గారావు, జిల్లా యూత్ నాయకులు రామిరెడ్డి చరణ్‌రెడ్డి, పలు రాష్ట్రకాంగ్రెస్ నాయకులను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు సూరపురెడ్డి వెంకటరెడ్డి, బీరవెల్లి మోహన్‌రెడ్డి, కొనకంచి రామకృష్ణ, కొనతం సత్యనారాయణరెడ్డి, బాణోత్ అర్జునా, జర్పుల భీముడునాయక్, టిడిపి యలమరెడ్డి కృష్ణారెడ్డి, గుగులోత్ వీర్యా, మొరం నవీన్, చింతలశ్రీను, అజ్మీర బాబురావు, బూక్య బన్షి, తదితరులున్నారు.

## ఎంపి కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు

***గార్ల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:***

మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాళోత్ కవితను ప్రజాప్రతినిధులు, మండల పార్టి నాయకులు, ప్రముఖులు, మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అత్తంటివారి స్వగ్రామమైన మండల పరిధి సీతంపేట గ్రామంలో పలుకార్యక్రమాలకు హాజరైన కవితను మర్యాదపూర్వకంగా కలుసుకొని గార్ల రైల్వేస్టేషన్ ప్రదానసమస్యలను ఆమే దృష్టికి తీసుకెళ్ళి వినతిపత్రం అందించి వివరించారు. స్థానిక రైల్లేస్టేషన్‌లో ప్లాట్‌ఫాంలపై డిస్‌ప్లేబోర్డులను, అభివృద్ధికి కృషి చేయాలని, శాతవాహన ఎక్స్‌ప్రెస్, ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదలకు కృషి చేయాలని కోరినట్లు వారు తెలిపారు. ఈసందర్బంగా ఆమే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బిఆర్‌ఎస్ రాష్ట్రనాయకులు, సీతంపేట వాస్తవ్యులు గట్టు రామచంద్రరావు ఈసందర్బంగా ఆమేతోపాటు కలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి శలీంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, టిఆర్‌ఎస్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ, సంగిశెట్టి ప్రభాకర్, రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటి మండల ప్రముఖులు కందునూరి ఈశ్వరలింగం, సీతంపేట గ్రాపెద్దలు, పార్టి నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నేరటి మల్లేష్ యాదవ్



**మునుగోడు, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని సింగారం గ్రామానికి చెందిన నేరటి మల్లేష్ యాదవ్ నియమించినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెరువు వెంకన్న గౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ కుల గణన తీర్మాణాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ,సిఎం రేవంత్‌రెడ్డికి, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రాష్ట్ర మంత్రి వర్గానికి జాతీయ కమిటి తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవిదంగా కాంగ్రెస్‌పార్టీ మాట నిలుపుకుందని , కుల గణన పూర్తి చేసిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహిస్తామని, బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కూడా కల్పిస్తామని రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందని, రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజిలంతా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్, సులేమాన్, నాగరాజు, సైదులు, మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపిపిగా అవ్వారి గీత శ్రీనివాస్

**చండూరు, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

వైస్ ఎంపిపి ఎంపికలో భాగంగా బుధవారం ఎంపిడివో కార్యాలయంలో ఓటింగ్ కార్యక్రమాన్ని జెడ్పీ సిఈవో శ్రీనివాస్‌రావు నిర్వహించారు. వైస్ ఎంపిపి పదవికోసం అవ్వారి గీత శ్రీనివాస్ ఒకే నామినేషన్ దాఖలు చేయడంతో ఎంపిక సులువు అయ్యింది. వైస్‌ఎంపిపిగా గొర్రె సత్తయ్య ప్రతిపాదించగా, చెరుపల్లి భాస్కర్ బలపరిచారు. వైస్ ఎంపిపి ఎన్నికకు ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి పల్లె కళ్యాని రవికుమార్, ఎంపిటిసి సభ్యులు గొరిగ సత్తయ్య, పెందోట వెంకటమ్మ, కావలి మంగమ్మ, తిప్పర్తి లక్ష్మమ్మ, అవ్వారు గీత, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పరిశోధన రంగాలను ఎంచుకోవాలి



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
విద్యార్థులు పరిశోధన రంగాలను ఎంచుకోవాలని స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.నాగార్జున రావు అన్నారు. బుధవారం కిడ్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఏఆర్పటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. శాస్త్రవేత్తల త్యాగాలతోనే నేడు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిందన్నారు. అధ్యాపకులు పాఠ్యాంశాలను ప్రయోగాలతో బోధించాలన్నారు. ప్రయోగాల బోధనతోనే విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెరుగుతుంది అన్నారు. సైన్స్ ఫలాలు సామాన్య ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. శాస్త్రవేత్తల ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కోదాడ ఎంపీపీగా మల్లెల రాణి ఏకగ్రీవ ఎన్నిక



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
కోదాడ మండల పరిషత్ అధ్యక్షులుగా మల్లెల రాణి బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత నెలలో కోదాడ ఎంపీపీ కవితా రెడ్డిపై అవిశ్వాస తీర్మానంకు సిద్ధం కాగా ఆమె ముందస్తుగా రాజీనామా చేశారు. కాగా అధికారులు వైస్ చైర్మన్ మలెల్లల రాణి బ్రహ్మయ్యకు ఇంచార్జి ఎంపీపీగా బాధ్యతలు అప్పగించారు. కాగా బుధవారం పాలకవర్గం సమావేశం నిర్వహించి ఆర్డీవో సూర్యానారాయణ ఎన్నిక నిర్వహించారు. ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు హాజరై మల్లెల రాణి బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం ఆర్డిఓ ఆమెకు నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన మల్లెల రాణి బ్రహ్మయ్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకవర్గ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రామచంద్రరావు, ఎంపీఓ పాండురంగన్న యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, సాదినేని అప్పారావు, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, పూర్ణచందర్‌రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజయరాఘవపురంలో
# విషాద ఛాయలు

**మునగాల, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని విజయరాగపురం, రేపాల గ్రామాల్లో బుధవారం విషాధ ఛాయలు అలుముకున్నాయి. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన మిరప కూలీలు కొట్టకూటి కోసం దినసరి కూలీ పని నిమిత్తం ఆటోలో మోతె మండలం బురకచర్ల వెళ్తుండగా మార్గమధ్యలో మోతె మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 12 మందికి గాయాలవ్వగా ముగ్గురు అక్కడికి అక్కడే మృతిచెందారు. మృతుల్లో ముగ్గురు విజయరాఘవపురంకు చెందిన వారు ఉండడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాధఛాయలు అలుముకున్నాయి. రోజు కూలీ పనులకు వెళ్ళి జీవనం గడుపుకునే ప్రమాదానికి గురై మృతిచెందడంతో గ్రామస్తులు ఒక్కసారిగా కంటతడి పెట్టారు. దీంతో పాటు రేపాలకు చెందిన మరొకరు మృతిచెందడం జరిగింది. దీంతో రేపాల గ్రామంలో కూడా విషాధ ఛాయలు అలుముకున్నాయి. కూలీ పనులు చేసే వారికి ఈ ప్రమాదంలో గాయపడి మృతిచెందడం పట్ల పలువురు కుటుంబసభ్యులకు ఓదార్చడంతో పాటు సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఘనంగా టైలర్స్‌ల దినోత్సవం




**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా బుధవారం నవోదయ టైలరింగ్ మాస్టర్స్ అసోసియేషన్ కోదాడ ఆధ్వర్యంలో గాంధీ పార్క్ సమీపంలో టైలర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు అల్లా బక్షు, ప్రధాన కార్యదర్శి మునిగంటి నాగాచారి కుట్టు మిషన్ల పితామహుడు ఎలియాస్ హువే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. వీరి ఆధ్వరనంయలో స్వీట్లు పంపిణీ చేసి టైలర్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులు చాంద్ పాషా, సూర్యప్రకాష్‌లు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టైలర్స్ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే.నాగుల్‌మీరా, హరీష్, సమీర్, పవన్, జానీ, మౌలానా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్
**100 గ్రాముల గంజాయి పట్టివేత**



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న సంఘటన కోదాడ మండల పరిధిలోని చిమ్మిర్యాల క్రాస్ రోడ్‌లో బుధవారం చోటు చేసుకుంది. విష్ణు సాయి అనే ఇద్దరు వ్యక్తులు ఆంధ్రా నుంచి అక్రమంగా గంజాయి తీసుకొస్తున్న వ్యక్తులను పోలీసులు సాధారణ తనకి చేస్తున్న క్రమంలో ఆటోలో వస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా వారి వద్ద 100 గ్రాములు గంజాయిని ఎస్ఐ అనిల్ రెడ్డి పట్టుబడి చేసి కేసు నమోదు చేయగా జి.రజిత రెడ్డి తదుపరి పరిశోధన చేసి నింధితులను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



**నడిగూడెం, ఫిబ్రవరి28, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారం ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం అయ్యాయి. రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్ష నిర్వహించారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 240 మంది విద్యార్థులకు గాను 183 మంది పరీక్షలకు హాజరయ్యారు. 57 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 232 మంది విద్యార్థులకు గాను 231 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరు అయినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ ఎం.సోమయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించారు. ఎస్సై అజయ్‌కుమార్ పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా విద్యుత్, త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించలేదు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు నర్సింహారాజు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.





## నూతన ఎస్ఐ జగన్‌కు సన్మానం



**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**
సంస్థాన్‌నారాయణపురం మండలం నూతన ఎస్ఐగా బాద్యతలు స్వీకరించిన జగన్‌ను వెంకంబావితండా మాజీ సర్పంచు పానుగోతు పాండురంగా నాయక్, కాట్రోతు రవి, పానుగోతు సంతోష్ నాయక్‌లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

## వెంకటాపురం పంచాయతీ సందర్శించిన డీపీవో



**మునగాల ప్రభాతవార్త:**
బుధవారం గ్రామపంచాయతీ వెంకటరాంపురం నందు జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ సందర్శించారు. గ్రామపంచాయతీ నర్సరీ, అంగన్వాడీ కేంద్రం పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేసి, వారి వెంట మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్‌గా నియామకం

**నడిగూడెం,ప్రభాతవార్త :**



మండలం లోని నారాయణపురం గ్రామానికి చెందిన వై.లింగారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ)లో అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్‌గా నియమిస్తూ బుధవారం కలెక్టర్ ఎస్.వెంకటరావు ఉత్తర్వులు జారీ చేశారు. నడిగూడెం మండల పరిషత్ అధికారిగా లింగారెడ్డి పనిచేస్తూ జనవరి మాసంలో పలు ఆరోపణల కారణంగా సస్పెన్షన్‌కు గురయ్యారు. విచారణ అనంతరం తిరిగి ఆయనను సూర్యాపేట జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్‌గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## కొత్త ప్రయోగాలకు సైన్స్ దోహదం : ఎస్.ఐ. సతీష్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:** కొత్త టెక్నాలజీలని కనుగొనేందుకు గాను సైన్స్ ప్రయోగశాలగా దోహదపడుతుందని హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సంబరాల్లో పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలను సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సైన్స్ అనేది చదివేది కాదు చేసేదని, సైన్స్ మీద అసక్తి గల ఉపాధ్యాయులు, విద్యార్థులు మాత్రమే ప్రయోగాలను చేయగలరన్నారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి ఉత్తమ ప్రదర్శనలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు నర్వనేని సతీష్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చల్మారెడ్డిగూడెం పాఠశాలలో:** అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు సైన్స్‌కు సంబంధించిన క్విజ్ పోటీలు, వ్యక్తృత్వ, వ్యాసరచన, సైన్స్ రంగోలి పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వద్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లిఖార్జున్, కొరేపాక చంద్రకళ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.








## టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి



**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:** టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, టైలర్ షాపులకు కరెంటు అమలు చేయాలని హాలియా టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు అయిటిపాముల శ్రీనివాస్ అన్నారు. బుధవారం హాలియాలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కుట్టుమిషన్ సృష్టికర్త విలియం హోవెల్స్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మండల స్థాయిలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్లు నిర్వహించాలని, వయోవృద్ధులకు పెన్షన్ అమలు చేయాలని, అరోగ్య భీమా కార్డులను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకు ముందు హాలియా ప్రధాన వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముసిని యాదగిరి, రాము, శ్రీనివాసచారి, కొంగరి రవి, గడ్డం రమణయ్య, అదిమూల అంజనేయులు, గడ్డం కృష్ణ, చైతన్య, శ్రీను, బ్రహ్మచారి, హరిబాబు, సత్యనారాయణచారి, మంగయ్య, వెంకటేశ్వర్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో లింగవివక్షతను రూపుమాపాలి

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:** సమాజంలో లింగ వివక్షతను రూపుమాపాలని, ఆడపిల్లని పుట్టనివ్వాలి, ఎదగనివ్వాలని, చదవనివ్వాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. బుధవారం హాలియాలో అంగన్‌వాడీ టీచర్స్ బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముందుగా మార్చి నెలలో పోషన పక్వాడ కార్యక్రమాలు మార్చి 1 నుంచి 15 వరకు నిర్వహించాలని తదుపరి బేటీ బచావో,బేటీ పడావో నిర్వహించాలన్నారు. ఆడపిల్లలకు చిన్నవయస్సులోనే పెళ్ళిల్లు చేయడం ద్వారా పుస్తకాలు మోయాల్సిన వయస్సులో గుండెలపై పుస్తెల భారం మోయవల్సి వస్తుందన్నారు. లింగ వివక్షత వల్ల ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలు చేయడం వల్ల 2011 జనాభా లెక్కల ప్రకారంబాలికల నిష్పత్తి 100 మంది బాలురకు 923మంది బాలకిలుమాత్రమే ఉన్నారన్నారు. పిల్లలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు జరిగితే హెల్ప్‌లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. అనంతరం డైరెక్టెట్ హైదరాబాద్ నుంచి వచ్చిన సర్టిఫికెట్లను అంగన్‌వాడీ టీచర్లకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్‌మీడియట్ పరీక్షలు



**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:** హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కళాశాలలో 396 మంది విద్యార్థులకు గాను 352 మంది విద్యార్థులు హాజరు కాగా 44 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారు. నిమిషం నిబంధన ముగ్గురు విద్యార్థినుల పాలిట శాపంగా మారింది. అలస్యంగా రావడంతో ముగ్గురు విద్యార్థులను అధికారులు అనుమతించలేదు. దీంతో వారు కంటతడి పెట్టి వెనుతిరిగారు.

## దేశానికి మోదీ ప్రభుత్వమే శ్రీరామ రక్షః సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్




**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:** దేశానికి మోదీ ప్రభుత్వమే శ్రీరామరక్ష అని భారతదేశ ప్రజలుకూడా అదే కోరుకుంటున్నారని సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ అన్నారు. బుధవారం హాలియా ప్రధాన సెంటర్‌లో ఏర్పాటుచేసిన విజయసంకల్పయాత్రలో పాల్గొని మాట్లాడుతూ మోదీని ప్రధానిగా ముచ్చటగా మూడవ సారి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని,కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ అని దేశంలో రెండు రాష్ట్రాల్లో మాత్రమే అపార్టీ అధికారంలో ఉందన్నారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేయడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం బీజేపీతోనే సాధ్యమైందన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపే చూస్తున్నాయని, భారత్‌ను విశ్వగురువుగా చూపించడమే మోదీ ప్రయత్నమన్నారు. సాగర్‌లో కనిపిస్తున్న జాతీయ రహదారులు, వెలుగుతున్న లైట్లు, ఐదుకేజీల బియ్యం, ఉపాధి హామీ పనులు, సిమెంట్ రోడ్లు, కేంద్ర ప్రభుత్వ అధ్వర్యంలోనేఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే వృధా అవుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీకి 8 సీట్లు ఉన్నాయని, భవిష్యత్‌లో 80 సీట్లు గెలుచుకుంటామని అశాభావం వ్యక్తపరిచారు. సమావేశానికి ఎమ్ఆర్‌పీఎస్ నాయకులుమద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నూకల నర్సింహారెడ్డి, కంకణాల శ్రీధర్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, జిల్లా నాయకులు కంకణాల నివేదితరెడ్డి, కొంపల్లి శ్రీనివాస్‌యాదవ్, మన్నెం రంజిత్‌యాదవ్, చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, చలమల వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, ప్రవీణ్‌కుమార్, ఉయ్యాల నర్సింహగౌడ్,జానకిరామయ్య, బాలాజీనాయక్, మురళి అయ్యగారు, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చిట్టిమళ్ల శ్రీనివాస్ ,శంకర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## టైం పాఠశాలలో సైన్స్ డే



**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28;** హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సీవీ రామన్ పుట్టిన రోజును బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి కోటిరెడ్డి సీవీ రామన్‌చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సైన్స్ అనేది చదివేది కాదు చేసేదని, సైన్స్ మీద అసక్తి గల ఉపాధ్యాయులు, విద్యార్థులు మాత్రమే ప్రయోగాలను చేయగలరన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే స్వపరిపాలన దినోత్సవం



**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 28:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే స్వపరిపాలన దినోత్సవం ఉపయోగపడతాయని హాలియాలోని అకాంక్ష ప్లేవే స్కూల్ కరస్పాండెంట్ మోహన్‌రావు, డైరెక్టర్ శ్రీనుబాబులు అన్నారు. బుధవారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గవర్నర్‌గా రేవంత్, ముఖ్యమంత్రిగా యశ్వంత్, డిప్యూటీ సీఎంగా రుషికేత్‌రెడ్డి, ఎమ్మెల్యేగా స్నేహరెడ్డి, హోంమినిస్టర్‌గా నవతేజ్ సత్య,కలెక్టర్‌గా త్రివేణి, జాయింట్ కలెక్టర్‌గా దామని శ్రీహాసిని, ఎమ్ఆర్‌వోగా హర్షవర్ధన్, ఎమ్ఈవోగా సహస్ర, విద్యాశాఖ మంత్రిగా ఆకాష్, ఆరోగ్య శాఖ మంత్రిగా దీప, డైరెక్టర్స్‌గా అక్షర, జాహ్నవి, సాత్విక్, ప్రిన్సిపాల్‌గా ప్రస్తుతి, సాత్విక్, కరస్పాండెంట్‌గా పవన్‌లు పలువురిని అకర్షించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డెనిజ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్ష కిట్లు అందచేత

**బచ్చన్నపేట, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరీక్ష కిట్లను అందచేసినట్లు బీఆర్ఎస్ నాయకులు ఇర్రి రమణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని 12ఉన్నత పాఠశాలలోని 351మంది టెన్త్ విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, బొడిగం చంద్రారెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడినడ, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిరాంరెడ్డి, మల్లారెడ్డి, తిరుమల్‌రెడ్డి, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడి కుటుంబానికి రూ. 25 వేలు చెక్ అందజేత

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండలంలోని పత్తిపల్లి గ్రామానికి చెందిన బుర్ర ఐలయ్య గౌడ్ గత నెల 31 న ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న కల్లు గీత కార్మికు సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గెండెబోయిన రవి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో టాడీ కార్పోరేషన్ అధికారులకు దరఖాస్తు చేయగా మంగళవారం రూ. 25 వేలు చెక్కును టీసీడిఓ లక్ష్మన్ కల్లు గీత కార్మిక సంఘం తో కలిసి అందజేశారు.

## విద్యార్థులోని ప్రతిభను గుర్తించేందుకు సైన్స్‌ఫెయిర్‌లు దోహదపడతాయి



**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :**

విద్యార్థులోని ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ దోహదపడతాయని విద్యాగ్రామర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బొల్లం లింగయ్యయాదవ్ పేర్కొన్నారు. సైన్స్‌ఫెయిర్ ద్వారా విద్యార్థుల క్రియేటివిటి బయట పడుతుందని తలెఇపారు. బుధవారం పట్టణంలోని విద్యాగ్రామర్ స్కూల్ 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులకు, ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం గురువుల బాధ్యత అని తెలిపారు. విద్యార్థుల్లో ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వాటిని జిల్లా స్థాయికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రన్, సైదులు, వెంకట్, సత్యనారాయణ, ధనలక్ష్మి, అనీష్, సరస్వతి, బోజిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ యూనిఫాం, స్టిచ్చింగ్ పనిని మేరు కులస్తులకు కేటాయించాలి



**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ పనిని మేర కులస్తులకు కేటాయించాలని పట్టణ మేరు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నామ రాంప్రసాద్, రాపర్తి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మేరు టైలర్స్‌డే సందర్భంగా పట్టణంలోని సంఘ కార్యాలయంలో పట్టణ మేరు సంఘం ముఖ్య సలహాదారుడు కొక్కు మోహన్, మేరు కుట్టు పరిశ్రమను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రభుత్వం శిక్షణ ఇచ్చే టైలరింగ్ సంస్థలు మేరు కులస్తులకు కేటాయించాలని కోరారు. మేరు ఫెడరేషన్ ఏర్పాటు చేసి కుల వృత్తిదారులకు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మేరు సంఘం గౌరవాధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి కే.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పీ.కిరణ్‌కుమార్, టీ.సుధాకర్, పీ.యాదగిరి, వెంకన్న, నరసింహా, ఆంజనేయులు, జయంతి, పద్మ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రసాంకేతిక రంగం అభివృద్ధియే దేశాభివృద్ధి

**గార్ల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:**

దేశాభివృద్ధి శాస్త్రసాంకేతిక రంగాలపై ఆధారపడి ఉంటుందని, శాస్త్రసాంకేతిక రంగం అభివృద్ధి పరిచిననాడే దేశాభివృద్ధి చెందుతుందని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్, గోపాలపురం ప్రదానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు,లు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రవేటు పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు శాస్త్రసాంకేతిక పరిశోధన రంగానికి ప్రభుత్వం నిధులు పెంచి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సైన్స్‌పట్ల, శాస్త్రీయరంగంపై విద్యార్థులు చిన్నతనం నుండియే మక్కువచూపి శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాలలో శాస్త్రీయం కాని అంశాలను తొలగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. పెద్దకిష్టాపురం, గోపాలపురం పాఠశాలలోని జీవశాస్త్ర ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, ఎన్. వీరభద్రం,లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రదానో పాధ్యాయులు నాగేశ్వరావు, సారంగపాణి, మహేష్, అబ్దుల్లా, థావుర్య, శంకర్, డి.పద్మ, రామచంద్రు, బి.శివ, మధు, వీరన్న, వీరస్వామి, బుచ్చా, విద్యార్థులు తదితరులున్నారు.

## ఘనంగా మహారుద్రాభిషేకం



**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :**

నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి, కాశీ శివలింగం ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా బుధవారం 108 మంది దంపతులచే మహారుద్రాభిషేకం, పార్థివ లింగార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా తదుపరి పూజా కార్యక్రమాలను నిర్వహించగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మారెడ్డి అంజిరెడ్డి, కౌన్సిలర్‌లు, కేసాని వేణుగోపాల్‌రెడ్డి కవిత, పబ్బు సాయిసందీప్‌రెడ్డి, అత్తయ్యగౌడ్, యాదగిరి నారాయణరెడ్డి, రామిరెడ్డి, నాగరాజు, పరమేష్, కర్నే ప్రసాద్, సత్తయ్యగౌడ్, రవి, నాగరాజు, పరమేశం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దయానంద సర్వస్వతి ద్విశత జన్మజయంతి వేడుకలను విజయవంతం చేయాలి



**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :**

ఆర్యసమాజ్ నల్లగొండలో ఏర్పాటు చేసిన 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆర్య ప్రతినిధి సభ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సౌజన్యంతో మార్చి 1,2,3 తేదీలలో నల్లగొండ ఆర్యసమాజ్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు మహర్షి దయానంద సరస్వతి ద్విశత జన్మజయంతి వేడుకలను జయప్రదం ఏయాలని ఆర్య సమాజ్ సభ తెలంగాణ అధ్యక్షుడు విటి రావు అన్నారు. బుధవారం ఆర్యసమాజ్ మందిరంలో ఏర్పాటు సమావేశంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. మూడు రోజుల పాటు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండవ రోజు జరిగే మహాయజ్ఞం కార్యక్రమానికి ప్రముఖ యోగా కార్యక్రమాలు రాందేవ్ బాబా, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ స్టాన్ రాష్ట్ర ప్రతినిధి గరగంటి శ్రీధర్, పతాంజలి రాష్ట్ర అధ్యక్షుడు బస్వరి శివుడు, భారత్, స్వాభిమాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పటిల్ శివకుమార్, ఆర్యసమాజ్ అధ్యక్షుడు, బోయపల్లి కృష్ణరెడ్డి, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ, గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శంకర్, కందిమట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

## దేశ పురోగతికి సైన్స్ ఎంతగానో ఉపయోగం

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:**

సైన్స్ టెక్నాలజీ అనేది దేశ పురోగతికి ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర పర్యావరణ అటవీ, టెన్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఏ.వాణిప్రసాదన అన్నారు. బుధవారం హనుమకొండ వడ్డెపల్లిలోని ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ ఇన్సిట్యూట్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యవరణ, అటవీ, టెక్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఏ.వాణిప్రసాద్ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యవరణ, అటవీ, టెక్నాలజీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎ.వాణి, ప్రసాద్ మాట్లాడుతూ జీవన విధానంలో సైన్స్ ఒక బాఘమని అన్నారు. ఏదైనా ఒక విషయాన్ని లోతుగా తెలుసుకునేందుకు సైన్స్ అనేది తోడ్పడుతుందన్నారు. సైన్స్ టెక్నాలజీలో దేశం మరింత ముందుకెళ్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైన్స్ టెక్నాలజీకి అధిక ప్రాధాన్యత నిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మెంబర్ సెక్రటరీ మారుపాక నగేష్, ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.చంద్రమౌళి, కళాశాల అధ్యఫకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్‌డే వేడుకలు

### టైలర్‌లకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించాలి



**మునుగోడు, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

ఏళ్ల తరబడి టైలర్ వృత్తిపై జీవిస్తున్న టైలర్‌లను ఆదుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించాలని మునుగోడు మాజి సర్పంచ్ మిర్యాల వెంకన్న కోరారు. బుధవారం టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడులకు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ టైలర్లను శాలువాలతో సన్మానించారు.అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు డాల్ఫిన్ శ్రీను మాట్లాడుతూ మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జీల పరిస్థితి దయనీయంగా మారిందని ,రెడీమేడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్ గిరాకిలు లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. చేతి వృత్తులను కాపాడుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందిస్తే ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, బండారి రఘు,మిర్యాల రవి, గోవర్ధన్, అవ్వారి చంద్రశేఖర్, యాదయ్య, నరసింహ, కృష్ణయ్య,పెంటయ్య, సైదులు,శంకర్,సైదులు, జీడిమడ్ల నరేష్,అశోక్,తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్షలలో ఒక నిముషం నిబంధన ఎత్తివేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్



**దేవరకొండ, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో ఒక నిముషం నిబంధనను వెంటనే ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం వద్ద నిముషం ఆలస్యం అయినందుకు ముగ్గురు విద్యార్థులను అనుమతించకపోవడంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపి మాట్లాడారు.ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనవల్ల చాలామంది విద్యార్థులకు నష్టం జరుగుతుందని, సంవత్సర కాలమంతా కష్ట పడి చదివిన విద్యార్థులు ఈ నిబందన కారణంగా పరీక్ష రాయలేకపోవడంతో తీవ్ర మనోవేధనకు గురవుతున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులలకు సరైన రవాణా సౌకర్యం లేక,ట్రాఫిక్ తదితర కారణాలవల్ల ఆలస్యం అవుతుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల పేరుతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసేవిదంగా ప్రభుత్వం నిర్ణయాలు ఉండకూడదని అన్నారు. ఒక్క నిముషం నిబంధనను శంకర్ తీవ్రంగా ఖండించారు.నిబంధనను ఎత్తివేయాలని 10 నిముషాలు ఆలస్యం అయినా పరీక్ష రాసేవిదంగా అవకాశం ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్, నవీన్, రాజేష్, మనీషా, సాయి, కల్పన,ఉన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**దేవరుప్పుల, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ చెన్నకేశవులును మంగళవారం కాంగ్రెస్‌నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్ఐ చెన్నకేశవులును శాలువాతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటం కలిగిన వాచ్‌ను బహుమతిగా అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుమల నాగరాజు, మండల సీనియర్ నాయకులు గుగులోతు నరేందర్, గుగులోతు రాజేందర్‌రెడ్డి, రెడ్డిరాజుల రమేష్, గుగులోతు భాస్కర్, మాలోతు చందర్, గాదరి రమేష్, బానోతు రాజన్న, ధరావత్ భాస్కర్, రతన్, దేవర వీరస్వామి, ధరావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో మరో నవశకం

పదేళ్ల తరువాత గ్యాస్ ధర సగం

**మర్రిగూడ, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

మర్రిగూడ మండల కేంద్రంలో 500ల రూపాయలకు సిలిండర్ ,200ల యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్రపటాలకు బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి మేతర యాదయ్య, మాజీ అధ్యక్షుడు రాందాస్, శ్రీనివాసు, మాజీ ఎంపిటిసి వెంకటపేట బాలయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, ఈద రాములు, పగడాల చిన్న అంజయ్య, పంతంగి సుధాకర్, గ్యార యాదయ్య, అశ్వత్ షాప్ శేషగిరి, పెద్ద అంజయ్య నీల శంకర్, పొనుగోటి శేఖర్, ఒంపు యాదయ్య, పగడాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.






## శివ స్వాములకు కొనసాగుతున్న అన్నదానం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శివ స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సన్నిదానంలో బుధవారం ఊదరి రామచంద్రం కుమారి సమరలు ప్రత్యేక పూజల అనంతరం శివదీక్షా పరులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నర్సింహా, కారింగు రాములు, బాతరాజు వెంకటరమణ, దోటి రమేష్, వీరమల్ల దాసు, నర్సింహా, రమేష్, సాయి, నర్సింహా, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ, శివ స్వాములు తదితరులున్నారు.

## మార్కెట్ కమిటీలో ఆర్యవైశ్యులకు రెండు స్థానాలు కల్పించాలి

..ఆర్యవైశ్య నేతల డిమాండ్



**మర్రిగూడ, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

త్వరలో రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్‌కు జరిగే పాలకమండలి ఎన్నికల్లో రెండు చైర్మన్ స్థానాలు ఆర్యవైశ్యులకు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాష్ట్ర నాయకులు ఊరే శ్రీదేవి లక్ష్మణ్ కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీతోపాటు మరొకటి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యుల పట్టించుకోలేదని, వారి విజ్ఞాపనలను పెడచెవిన పెట్టాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపిపి కొండూరి భవాని పవన్ కుమార్, ఆర్యవైశ్య మాల్ పట్టణ అధ్యక్షుడు వాస శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సీతారాములు, పోలిశెట్టి సత్యనారాయణ, పోల అశోక్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వ్యాపారస్తులు ,తదితదరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫలాలు సమాజానికి ఉపయోగపడాలి

**త్రిపురారం, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

సైన్స్ మానవ, సామాజిక వికాసానికి దోహదపడేలా ప్రాజెక్టులు రూపొందించాలని త్రిపురారం ఎస్ఐ కైగూరి వీరశేఖర్ అన్నారు. ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఆల్ఫా, లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యాబోధనలో తెలుసుకున్న అంశాలను కుర్మాధార అంశాలను జోడించి కొత్త విషయాలపై పరిశోధించి నూతన ప్రాజెక్టులను ఆవిష్కరించాలన్నారు. వాటి వినియోగం, అవగాహనలను పలువురితో పంచుకొని సామాజిక రుగ్మతలను రూపుమాపాలన్నారు. నూతన ఆవిష్కరణలను రూపొందించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సలీం, కందిమల్ల దామోదరర్, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కెజిబివి పాఠశాల అథ్లెటిక్స్‌కు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

గుజరాత్ రాష్ట్రంలో జరిగిన నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్స్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొన్న నారాయణపురంకు చెందిన కస్తూరిబా గాంధీ పాఠశాల బాలిక సబావత్ రాజేశ్వరికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనవంతుగా రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# పథక పారదర్శక నిర్వహణకే సామాజిక తనిఖీలు



పిడి నాగిరెడ్డి

**త్రిపురారం, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

కూలీల వలసల నియంత్రణలతోపాటు వనరుల కల్పనను ఉద్దేశించి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల పథకంలో పారదర్శక నిర్వహణకే సామాజిక తనిఖీలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు నాగిరెడ్డి అన్నారు. 13వ సామాజిక తనిఖీల్లో భాగంగా మార్చి 2022 నుండి 2023 మార్చి వరకు మండలంలోని 32 గ్రామ పంచాయతీ లలో సుమారు రూ. 1.60 కోట్లతో చేపట్టిన 543 పనులపై గ్రామాలలో సామాజిక తనిఖీ బృందాలు పనుల పరిశీలన, నిర్వహణ ఈ నెల 21నుండి 26 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్వహించిన గ్రామ సభల నివేదికలపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి పథకంలో మస్టర్, పనుల, వన నర్సరీ తదితరాల నిర్వహణతోపాటు కూలీల నగదు చెల్లింపులు అనే అంశాలపై జరిగిన పొరపాట్లను పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు, అంబుడ్స్ మెన్ మహ్మద్ గౌరీ, మిర్యాలగూడ క్లస్టర్ ఏపిడి నరసింహారావు, ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ, తహసీల్దార్ గాజుల ప్రమీల, ఏపివో శ్యామల, ఎస్ఆర్‌పి రాజు, ఈసి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**పిడి నాగిరెడ్డికి సన్మానం:**

డిఆర్‌డివోగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలను చేపట్టి మొదటిసారిగా మండల కేంద్రానికి విచ్చేసిన డిఆర్‌డిఎ పిడి నాగిరెడ్డిని ఎంపిపి అనుముల పాండమ్మ ,ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభల ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కోడిరెక్క రాజేందర్, కంచి రమేష్, షేక్ జాఫర్, ఉపేందర్, తదితరులు ఉన్నారు.

**చెన్నాయిపాలెంలో:**

ప్రపంచ మేధావి, సైన్స్ పితామహుడు డాక్టర్ సివిరామన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, మక్లా నాయక్, దశరథ నాయక్, దుర్గా మల్లేశ్వరి, శ్రీదేవి ,పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలనాదినోత్సవ వేడుకలు

**మర్రిగూడ, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

మర్రిగూడలోని వట్టిపల్లిలోగల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా తమతమ బాధ్యతలను అద్వితీయంగా నిర్వర్తించారు. కలెక్టర్‌గా జెంటామైసిన్, డిఈఓగా పి. మౌనిక, ఎంఈవోగా ఎం. కిరణ్, హెడ్మాస్టర్‌గా జె. తేజ, ఎంపిపిగా పి. శివానిలు తమ పాత్రలకు వన్నె తెచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు మెమెంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్య, ఉపాధ్యాయులు కేశవ, దామోదర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మీనాకుమారిలు పాల్గొన్నారు.



# జాతీయ సైన్స్ దినోత్సవం

**నూతనకల్, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నాగార్జున ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వతహాగా పలు ప్రయోగాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాలను ఏర్పరుచుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రయోగాల ప్రదర్శనను తిలకించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది యాదగిరి, రమేష్, మతిన్ రాజేశ్వరి, రామన్న, శ్రీలత, రాజేశ్వరి, యశ్వంత్ ,విద్యార్థులు పాల్గొన్నారు.



# హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కోతి సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా 3వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైస్ చైర్మన్ ఎన్నికలో భాగంగా నిర్వహించిన ఈ ఎన్నికలో వైస్ చైర్మన్‌గా కోతి సంపత్‌రెడ్డిని 12వ వార్డ్ కౌన్సిలర్‌వెలిదండ సరిత వీరారెడ్డి ప్రతిపాదించగా 22వ వార్డ్ కౌన్సిలర్ అమరబోయిన సతీష్‌తోపాటు 21మంది కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. దీంతో వైస్ చైర్మన్‌గా కోతి సంపత్‌రెడ్డి ఎంపిక ఎలాంటి పోటీ లేకుండా జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్‌గా ఎంపికైన కోతిసంపత్‌రెడ్డి మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి, చైర్మన్ గెల్లి అర్చన రవి, పాలక కౌన్సిలర్లకు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాల్టీపరిధిలో అందరి సహకారంతో హుజూర్‌నగర్ మున్సిపాల్టీని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళతానని అందరి సహాయ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గెల్లి అర్చన రవి, కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి,కౌన్సిలర్లు ఒరుగంటి నాగేశ్వరరావు, యరగాని గురవయ్య, కుంట ఉపేంద్ర, తేజావత్ రాజునాయక్, గుండా ఫణికుమారి, వేముల సరిత, కారింగుల విజయ, అమరబోయిన సతీష్, గాయత్రి భాస్కర్, గంగరాజు, జక్కుల శంభయ్య, కొమ్ము శ్రీను, కెఎల్‌ఎన్.రావు, గుంజా భవాని, ములకలపల్లి రాంగోపి, బొల్లెద్దు ధనమ్మ, అట్లూరి మంజుల, దొంతగాని పద్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కుంట సైదులు, సులువ చంద్రశేఖర్, పులిచింతల వెంకటరెడ్డి, పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# " పిట్టలదొర " కళారూపంతో నాటి ప్రభుత్వ వైపల్యాలను ఎండగట్టిన నర్రా రాఘవ రెడ్డి

## కేరళ సంస్సులో ఓయూ రిసెర్చ్ స్కాలర్ నర్రా ప్రవీణ్ రెడ్డి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సమాజానికి హాస్యాన్ని వ్యంగ్యాన్ని పంచిన కళారైపం పిట్టలదొర అని, 64 పగటివేషాలలో వ్యష్టి కళారూపంగా తీర్చిదిద్దిబడి ప్రజలకు చేరువయ్యిందని నర్రా ప్రవీణ్ రెడ్డి అన్నారు."రెండు తెలుగు రాష్ట్రాల్లో పిట్టలదొర జానపద కళారూపం పరిశీలన : నర్రా రాఘవ రెడ్డి లత్కోర్ సాబ్ కృతి – రాజకీయ సామాజిక ధృక్పధం" అనే అంశంపై ఓ యూ రిసెర్చ్ స్కాలర్ నర్రా ప్రవీణ్ రెడ్డి పరిశోధనాత్మకంగా మాట్లాడుతూ పిట్టలదొర కళారూప వైశిష్ట్యాన్ని తెలిపారు.పగటివేళ ఉనికితో పాటు పిట్టలదొర పూర్వ నేపధ్యం పదీవిర్భావం, వేశధారణ, వారి జీవన విధానాల గురించి తెలిపారు.పిట్టలదొర మాటల్లో గల చమత్కారం, వ్యంగ్యం, హాస్యం గురించి సోదాహరణంగా విశ్లేషించారు.మాజి నకిరేకల్ శాసన సభ్యులు నర్రా రాఘవ రెడ్డి లత్కోర్ సాబ్ మాటలతో నాటి ప్రభుత్వ పధకాలలో, ప్రణాళికలలో గల లోటు పాట్లను ఎండగట్టాడని, ప్రజలను చైతన్యం చేయడానికి ఈ రూపాన్ని ఉ పయోగించుకొని పఫు లమ య్యా డని చె ప్పారు.నర్రా రాఘవరెడ్డి మా టలలోని ఆంత ర్యాన్ని, స్వ రూపాన్ని పలుక ుబడులను ఈ సందర్భంగా విశ్లేషించి చెప్పారు ప్రవీణ్.తదనంతరం గతంలో నర్రా రాఘవ రెడ్డి రాసిన లత్కోర్ సాబ్ పుస్తకాల ప్రతులను పంచి పెట్టారు.కేరళ రాష్ట్రంలో వ వి శ్వవిద్యాలయం మౌలానా కళాశాలలు సంయ ుక్తంగా నిర్వహించిన 30వ ఫో జిల్స్ జాతీయ వార్షిక సమావేశం, జానపద విజ్ఞాన జాతీయ సదస్సులో పాల్గొని చేసిన ఈ పత్రప్రసంగంతో వివిధ రాష్ట్రాలకు చెందిన జానపద విజ్ఞానవేత్తలను ఆకట్టుకున్నారు ప్రవీణ్ రెడ్డి.



# ఘనంగా టైలర్స్‌డే

మఠంపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



టైలర్స్‌డేను పురస్కరించుకొని మండలవ్యాప్తంగా టైలర్ స్‌డేను ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద జెండా ఎగురవేసి కుట్టుమిషన్‌కనిపెట్టిన విలియంహో చిత్రపటానికి పూలమాలలు వేశారు. విలియమ్స్‌హో జన్మదినాన్ని టైలర్స్‌డేగా జరుపుకోవడం జరుగుతుందనివారన్నారు. ఈ కార్య క్రమంలో రామచ ంద్రయ య్య, నర్సింహారావు, మురళి, వెంకటరమణ, టైలర్ స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సైన్స్‌ను ఆనందించడం, ఆచరించడం-ఆవిష్కరణలకు మార్గం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సైన్స్‌ను అనందించడం, ఆచరించడం కొత్త ఆవిష్కరణలకు మార్గం అణి మహాత్మాగాంధి ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి , సిసిఎంబి ప్రధాన శాస్త్ర వేత్త డా॥ ఆరవింద్ కుమార్ అన్నారు.బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు.ఈ రంగంలో కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాల్సిన బాధ్యత ఉన్నత విద్యావ్యవస్థపై ఉందని వారు అన్నారు.అనంతరం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ప్రసంగాలను వక్తలు అందజేశారు.అనంతరం విద్యార్థులు రూపొందించిన నమూనాలను ప్రదర్శించారు.సివి రామన్ ప్రయోగాలను విద్యార్థులకు వివరి ంచారు.కార్యక్రమంలో సైన్స్ డీన్ వసంత, కళాశాల ప్రిన్సిపాల్ డా॥ప్రేమ్ సాగర్, ఫ్యాకల్టీదోమల రమేశ్, కళ్యాణి,జ్యోతి,




ప్రశాంతి, తిరుమల,హైమావతి,ఉపేందర్ రెడ్డి, రమేశ్, ఆంజనేయులు, మశ్చీందర్, వాగ్దేవి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాకారునికి ఆర్థిక చేయూత

మఠంపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని భీలా ్యనాయ క్‌తండాకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు బాణోతు సతీష్‌కు బు ధవారం మఠంపల్లి మాజీ గ్రావ ుసర ్పంచ్ ఆదూరి స్రవంతి కిశో ర్‌రెడ్డి ఆర్థికస ాహాయం అంద ాజేశారు. ఈ సం దర్భంగా మాట ్లాడుతూ క్రీడాకా రులను, చదువులో రాణించే వారిని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని దీని ద్వారా వారికి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని క్రీడల్లో రాణి ంచాలని సతీష్‌ను ప్రోత్సహించారు.



# ఉన్న వనరులను వినియోగించుకుని నూతన ప్రయోగాలకు పూనుకోవాలి

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మనకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని జీవన పరిమాణాలను మరింత సరళతరం చేసుకోడానికి నూనత ప్రయోగాలకు పూనుకోవాలని, ఉపాధ్యాయులు అందించే జ్ఞానాన్ని అవగాహన చేసుకుని నూతన ప్రయోగాలకు, ఆవిష్కరణలకు విద్యార్థులు పూనుకోవాలని నల్లగొండ మండలం పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ కుమారి అన్నారు.బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగాలను, నమూనాలను పరిశీలించన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.మన పరిసరాలన్నీ విజ్ఞానశాస్త్రంతో ముడిపడిఉన్నాయన్న విషయాన్ని విద్యార్థులు ఎంతో చక్కగా ఉదాహరణలతో వివిరించడాన్ని ఆమె అభినందించారు.విద్యార్థులు నిజమైన గుండె, కాళేయం, మూత్రపిండాలు, ఉపిరితిత్తుల భాగాలను వాటి యొక్క పని తీరును వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థులు వివిధ రకాల సైన్ స సంబంధిత బొమ్మలను ఆకర్షణీయంగా రంగుల రంగుల రంగవల్లులతో రూపొందించి అందరినీ ఆకర్షించారు.వీరికి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు సివిరామన్, ఇతర శాస్త్రవేత్త జీవితాల గురించి చక్కగా వివరించారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ ప్రయోగాలను తిలకించి విద్యార్థులకు అభినందించారు.క్విజ్ పోటీలు నిర్వహించి విజ్ఞాన శాస్త్రంలోని పలు అంశాలపై విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు.కార ్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బిసి గురుకులాల కార్యదర్శి డా॥ మల్లయ్య భట్టు జన్మదినం సందర్భంగా ఎంజెపి సిఈఓ బాటసింగారం విద్యార్థులకు నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో 241 మంది విదా ్యర్థులకు పరీక్ష పాడ్లు, పెన్ను లు, పెన్సిళ్ళు అంద జేశాం ఈ.కాం ర్యక్రమంలో ప్రిన్సిపల్ వీరభద్రం, ఎటిపి సురేఖ, ఐసిటి అఖిల్, డిడబ్ల్యు వార్డెన్ శ్రుతి, నేస్తం వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥ టిజి.లింగం గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఉమ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా జీవధ్వజ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో శ్రీకనకదుర్గ, మహాలక్ష్మి, మహాసరస్వతి, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి నవగ్రహ సహిత జీవధ్వజ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం బుధవారం భక్తుల కోలహాల మధ్య అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండవ దేవత పూజలు, అనుస్థాపనములు, పంచామృత ాధివాసములు, సుగంధ ద్రా వ్యాధివాసములు, జలాది .వా సం, ప్రభుతా బలి, గ్రామ ప్రదక్షిణం, వస్త్రాధి, శయనాధి, నీరాజన మ హామంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్య క్రమా లను వేదపం డితులు బ్రహ్మశ్రీ తాటిపాముల నరసి ంహమూర్తి, పుల్లాబాట్ల శివరామశర్మల అ ధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా కార్యక్ర మాలు నిర్వహించారు. గ్రావ ంం లో పండుగ వాతావరణం నెల కొంది. జలవాసంలో భాగంగా మహిళలందరూ బిం దెలతో దేవతా మూర్తుల విగ్రహాలను పూజించారు. యాగ యజ్ఞాధి కార్యక్రమాలలో





పుణ్యదంపతులు పాల్గొన్నారు. ఈనెల 29న మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో జరిగే శ్రీకనకదుర్గా, మహాలక్ష్మి, మహాసరస్వతి, గణపతి, సుబ్రమణ్యేశ్వర, నవగ్రహసిత జీవధ్వజ ప్రతిష్టా మహోత్సవానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, అర్డీఓ చెన్నయ్య, తహశీల్దార్ హరిబాబు, ప్రముఖులు పాల్గొనున్నట్లు అలయ కమిటి సభ్యులు తెలిపారు.

---

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకంరెండున్నర నెలల్లోనే 4 పథకాలు అమలు

## ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సిఎం ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర నెలల్లోనే 4 పథకాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 100 రోజుల్లో అరు గ్యారెంటిలను అమలు చేస్తుందన్నారు. తెలగాణలో 10 ఏళ్ల తర్వాత ఇప్పుడే ప్రజాపాలన ప్రారంభమైందని, ప్రజాపరిపాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు అదరించాలన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో మిగిలిన పథకాలన్నింటిని పూర్తి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, ఎంపిపి



నందినిరవితేజ, సునీతకృపయ్య, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, కొమ్మ నాగలక్ష్మి, పందిరి అనిత, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్, సిద్దునాయక్, జగ్గారెడ్డి, చలపతిరావు, సురేందర్‌రెడ్డి, కిరణ్, అంజిరెడ్డి, ఇంద్రకమార్, అబ్దుల్లా, చక్రీ, వెంకటేష్‌గౌడ్, చిలుకల మురళియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

---

# పారంభమైన ఇంటర్ పరీక్షలు..విద్యార్థులకు శాపంగా మారిన ఒక నిమిషం నిబంధన

## సమయం డాటడంతో ముగ్గురు విద్యార్థులు పరీక్షలకు దూరం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు/సంస్కృత పరీక్షలు జరిగాయి. మిర్యాలగూడలో ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాట్లు చేసిన అధికారులు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. ఒక్క నిమిషం నిబంధనతో పట్టణ పరిధిలో ముగ్గురు విద్యార్థులను పరీక్షకేంద్రంలోకి అనుమతించక పరీక్షలు రాయలేకపోయారు.



ఇంటర్ బోర్డు నిబంధన విద్యార్థులకు శాపంగా మారిందని పలు విద్యార్థి సంఘాలు అరోపిస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని



ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఒక నిమిషం నిబంధనతో ముగ్గు విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. ఇంటర్ బోర్డు నిబంధనలతో పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు అనుమతించకపోవడంతో విద్యార్థులు ఏడ్చుకుంటూ వెనుతిరిగారు. ఒక్క నిమిషం నిబంధనను వెంటనే తొలగించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఒక నిమిషం నిబంధన ఎత్తివేయాలి: ఎస్ఎఫ్ఐ

ఇంటర్ వార్షిక పరీక్షల ప్రవేశానికి అమలు చేస్తున్న ఒక్క నిమిషం నిబంధనను తక్షణమే ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ఏడదంతా కష్టపడి చదివి నిమిషం నిబంధనతో జిల్లా వ్యాప్తంగా పలువురు విద్యార్థులు పరీక్షరాయలేకపోయారన్నారు. తక్షణమే ప్రభుత్వం నిమిషం నిబంధనను ఎత్తివేయాలని కోరారు. అయన వెంట జగన్‌నాయక్, వదూద్, శివలున్నారు.




# అదనపు జిల్లా కోర్టు లోక్ అదాలత్ సభ్యులుగా కృష్ణయ్య, నాగార్జున నియామకం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

రెండవ అదనపు జిల్లా కోర్టు హుజూర్‌నగర్ లోక్ అదాలత్ సభ్యులుగా న్యాయవాదులు చల్లా కృష్ణయ య్య, కమతం నాగార్జునలను నియమిస్తూ ప్రిన్సిపల్ జిల్లా కోర్టున్యాయమూర్తి రాజగోపాల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సభ్ యులుగా వీరు వ్యవహరించనున్నారు. అలాగే సీనియర్ సివిల్ జడ్జి లోక్‌అదాలత్ సభ్యులుగా జుట్టుకొండ సత యనారాయణ, గొట్టె ప్రశాంత్‌లు, జూనియర్ సివిల్ జడి జ కోర్టులో లోక్ అదాలత్ సభ్యులుగా పాలేటి శ్రీనివాసరావు, బాణోతు శంకర్‌నాయక్‌లను నియమించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్ల పట్టివేత

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అలగడప శివారులోని మూసినది నుండి అక్రమంగా తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ సతీష్‌వర్మ తెలిపారు. స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో అయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలకేంద్రంతో పాటు పెంచి కల్‌దిన్నె గ్రామానికి చెందిన సామా తేజ, రాపోలు సైదులు, గుండ్ల రమేష్‌లు ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి స్వాధీనం చేసుకొని రూరల్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనకు బాధ్యులైన ట్రాక్టర్ యాజమానులు శాఖమూరి శ్రీకాంత్, పంగ శ్రీనులపై కేసు నమోదు చేసినట్లు అయన తెలిపారు.

# అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం

## -మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు అన్నారు. బుధవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అయన విలేకర్లతో మాట్లాడుతూ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, నేరస్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచర్చించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, పిడిఎస్ బియ్యం, గంజాయి, మద్యం తరలిస్తున్నట్లు సమాచారం ఇస్తే వెంటనే స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే వారి సమాచారం వెంటనే ఇవ్వాలన్నారు. అయన వెంట ఎస్ఐలు సతీష్ దాచేపల్లి విజయ్‌కుమార్, ఇరుగు రవికుమార్‌లున్నారు.

## మాడ్గులపల్లిలో బేటిబచావో-భేటీపడవో ప్రతిజ్ఞ

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నవోదయ ప్రైవేటు పాఠశాలలో బుధవారం ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో బేటి బచావో - భేటీ పడవో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీస్ సిడిపివో చంద్రకళ మాట్లాడుతూ.. ఆడపిల్లలు చదువుపై ఆసక్తి కలిగి ఉండి పద్దెనిమిది ఏళ్లు పూర్తయినా తరువాతే వివాహం చేసుకొని బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. బాలికలు ఉన్నత చదువులు చదివి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. ముఖ్యంగా ఆపద సమయంలో బాలికలు 100, 1098, 181 నెంబర్లకు ఫోన్ చేసి సహాయం తీసుకొని తమను తాము రక్షించుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి బలవర్ధకమైన పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యాంగా ఉండాలని సూచించారు. అనంతరం కిషోర బాలికలతో బేటి బచావో - భేటీ పడవో



ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సి రెడ్డి, కరస్పాండెంట్ రేణుక, అంగన్వాడీ సూపర్వైజర్లు రజిని, నాగమణి, టీచర్లు సుశీల, మారియమ్మ, అరుణశ్రీ, ఆశ వర్కర్లు పుష్ప జ్యోతిలతో పాటు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

మోత్కూర్ ప్రభాతవార్త:



బుధవారం జాతీయ సైన్స్ డే వేడుకలు మోత్కూర్ అక్షర పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షర పాఠశాల కొత్త భవనంలో అన్యువల్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. దీనిని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన ఐఐటీ ఒలంపియాడ్ ఎగ్జామ్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అక్షర డైరెక్టర్స్ అందించారు. అనంతరం విద్యార్థుల నృత్య కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా వేడుకలను విజయవంతం చేసిన విద్యార్థులను అక్షర స్కూల్ డైరెక్టర్స్ ఎం.రాజిరెడ్డి, శివాని, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## బీజేహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చందు

వేములపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, యువనాయకుడు నిడుగొండ రామచంద్రు నియమితులైయ్యారు. ఈ మేరకు బేడ బుడగజంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్నెం, చైర్మన్ గగనం శ్రీనివాసులు, వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్పలు రామచంద్రు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బీజెహెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన బీజెహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులకు సహకరించిన జిల్లా నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బీజెహెచ్ పిఎస్‌ను బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు నిడుగొండ రామచంద్రుకు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది బేడ బుడగ జంగం ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, కేసు నమోదు

నాగారం ప్రభాతవార్త:

నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం బిక్కేరూ వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక అవసరం ఉన్నవారు తప్పక తహసిల్దార్ వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు.

## బిసి గురుకుల సెక్రటరీ మల్లయ భట్టు జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావుపూలే బిసి గురుకుల సెక్రటరీ మల్లయ్యభట్టు జన్మదిన వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు, పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు అమరవరపు ప్రేమ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మధు, జగదీష్, వినయ్‌గౌడ్, ప్రశాంత్, నవీన్‌యాదవ్, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అధికారులతో డిఆర్‌డివో సమీక్ష సమావేశం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గ గ్రామీణ అధికారులతో సూర్యాపేట డీఆర్‌డివో మధుసూదన్‌రాజు బుధవారం హుజూర్‌నగర్ టౌన్‌హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై సమీక్షతోపాటు అన్ని మండలాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివోలు లావణ్య, వనజ, సోమసుందర్‌రెడ్డి, ఖాజాఅజ గ్ర్ అలీ, పవన్‌కుమార్, విజయ్‌కుమా ర్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు పిచ్చయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రైస్ మిల్లు కార్మికుడు పిచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టిఆర్‌ఎస్ కెవి సిఐటియు యూనియన్ నాయకులు, రైస్‌మిల్లు డ్రైవర్లు బుధవారం ఆయన కుటుంబ సభ్యులకు రూ.32 వేలు ఆర్థికసహాయం అందించారు. ఈ సందర్భంగా టిఆర్‌ఎస్ కెవి నియోజకవర్గ కార్మిక సంఘాల అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనులు మాట్లాడుతూ పిచ చ్చయ్య మరణంకార్మికవర్గానికి తీరనిలోటని అన్నారు. ఆయన కుటుంబానికి కార్మిక సంఘాలు చేదోడు వాదోడుగా ఉంటాయని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయం కొరకు ముందుకొచి చ్చన రైస్ మిల్ డ్రైవర్లకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకాయల మల్లయ్య, సలువాది సైదులు, ఎర్రయ్య, వెంకన్న, అంజి, పర్వతాలు, తిరపయ్య, లాలయ్య, కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డికి సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాలీ ట వైస్ చైర్మన్‌గా బుధవారం ఎంపికైన 3వ వార్డ్ కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డిని హుజూర్‌నగర్ రంగస్థల కళాకారుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ 3వ వార్డ్ కౌన్సిలర్‌గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు వార్డులో చేపట్టి వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సంపత్‌రెడ్డి పట్టణాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగస్థలకళాకారుల సంఘం నాయకులు దొంతగాని సత్యనారాయణ, జొన్నలగడ్డ గోవిందు, భద్రాచలం, కస్తాల వీరబాబు, దాసరి సుకన్య, ములకలపల్లి శ్రీను, గోపనబోయిన వెంకటేశ్వర్లు, గొట్టెముక్కల రాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపెంటలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

వేములపల్లి ప్రభాతవార్త:



నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర వెంకటరామన్(సి.వి.రామన్)కు రామన్ ఎఫెక్ట్‌ను ప్రకటించిన ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించగా విద్యార్థులు సైన్స్ బొమ్మలతో కూడిన ముగ్గులు వేయడంతో పాటు ప్రయోగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థిగా తాను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడం కోసం అతి చిన్న వయసులోనే శాస్త్ర విజ్ఞానంపై అవగాహన ఏర్పాటు చేసుకొని ప్రయోగాలు చేసి ప్రపంచం గర్వించదగిన శాస్త్రవేత్తగా సివి రామన్ పేరు గాంచారన్నారు. విద్యార్థులు తాము అనుకున్న రంగంలో కృషి చేసి ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థుల చేత ప్రయోగాలు చేయించి, బొమ్మలు వేయడానికి ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఏలేటి వినోద్‌కుమార్, మైనం కృష్ణయ్య, లగిశెట్టి చైతన్య లత, ఉపాధ్యాయులు పెద్దిరెడ్డి అమరేందర్ రెడ్డి, నల్ల మేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య, చాడా విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ తెలిపారు. మండలంలోని పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తవ్వి రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను ఆగా మోత్కూర్ శివారులో పట్టుకొని అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన ట్రాక్టర్ డ్రైవర్ బొడ్డు సాయికుమార్‌పై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



# ఇంటర్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఎస్సీ గురుకుల పాఠశాల, శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి పరీక్షలలో భాగంగా బుధవారం నాడు ఇంటర్ మొదటి సంవత్సరం మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ప్రభుత్వ ఎస్సీ గురుకుల పాఠశాలలో 266 విద్యార్థులలో 26మంది విద్యార్థులు వివిధ కారణాలతో పరీక్షలకు గైర్హాజరు అయినట్లు పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ ఎం.రమణమ్మ తెలిపారు. శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో 193మంది విద్యార్థులకు గాను ఒక విద్యార్థి పరీక్షలకు గైరాహాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ వాసురాం తెలిపారు. వారితో పాటు ఎస్సీ గురుకుల పాఠశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ సాయిల్, శ్రీక్రాంతి జూనియర్ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ రాజు, సిట్టింగ్ స్కాడ్ శంకర్, దుండిగల్ల అశోక్, ఎర్రమాద గోవర్ధన్‌రెడ్డి, చీఫ్ స్కాడ్, ఫ్లయింగ్ స్కాడ్‌ల పర్యవేక్షణలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు జరిగాయని, మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షల కేంద్రాలలో ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్‌తో పాటు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఐదవ రోజుకు చేరిన చీదెళ్ల లక్ష్మి తిరుపతమ్మ జాతర

## రామన్నగూడెంలో అమ్మవారి ఊరేగింపు

**పెన్‌పహాడ్,28ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చీదెళ్ల శ్రీ లక్ష్మి తిరుపతమ్మ జాతర బుధవారం ఐదవ రోజుకు చేరుకుంది.కాగా జాతర సదర్భందా ఏర్పాటు చేసిన రెండు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డి క్రీడలు ముగిశాయి. దీంతోపాటు .రామన్నగూడెంలో అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.మెడిసిన మెట్ల శివ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం,మినీ ఈవెంట్‌లో భాగంగా వైజాగ్ వారిచే డాన్స్ బేబి డాన్స్,మిమిక్రీ కార్యక్రమాలు నిర్వహించారు.జాతరకు విచ్చేసిన భక్తులతో ఆలయ ఆవరణ పోటెత్తింది.కబడ్డి క్రీడలు మొదటి బహుమతి సూర్యాపేట టీం,ద్వితీయ బరాకత్ గూడెం, తృతీయ మిషన్ వైజాగ్ ,చతుర్థ ఆర్ఆర్‌సి

హైద్రాబాద్, చతుర్థ మహబూబాబాద్,ఆరవది చిన్నగంజం ఏడవబహుమతి సిద్దిపేట, ఎనిమిదవ బహుమతి చీదెళ్ల గ్రామానికి చెందిన టీంలు కైవసం చేసుకున్నాయని ఆలయ కమిటి చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జూలకంటి వెంకట్‌రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజి సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ, జలా సైదులు, గోవిందు,పిచ్చయ్య, నాయకులు యడ్ల వెంకట్‌రెడ్డి, వరికల్లు శ్రీనివాస్, కీర్తి వెంకట్‌రావు, అమృతరెడ్డి, మడ్డి అంజిబాబు, చిన్నపండి నరసయ్య దొంతగాని రాంబాబు, చింత రాంబాబు, రాజశేఖర్‌రెడ్డి, బిజిగా గోపి, గొట్టిపర్తి గోపయ్య వెన్న సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం అనంతుల నాగరాజు, అతని స్నేహితుడు మహేష్ బైక్‌పైన వారి గ్రామం నుండి హైదరబాద్ వెళ్లుచుండగా వెలుగుపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్నటు వంటి లారీ నెంబర్ ఎపీ 39టీవీ6487 గల వాహనం అతి వేగంగా అజా గ్రత్తగా వచ్చి నాగరాజు బైకుని ఢీకొనడంతో నాగరాజు, మహేష్‌లకు దెబ్బలు తగలడంతో సూర్యాపేటలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స చేస్తుండగా నాగరాజు చనిపోయాడు అని తెలిపారు. అనంతుల ఏకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ఇరిగేషన్ డీఈ పిచ్చయ్యను సస్పెండ్ చేయాలి

**నాగారం ప్రభాతవార్త:**



ఇరిగేషన్ డీఈ పిచ్చయ్యను సస్పెండ్ చేయాలని నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట రైతులు కోరారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పెద్దిన్ చెరువులోని సాగునీరు చేపల కాంట్రాక్టర్ దుర్వినియోగం చేస్తున్నారని పత్రిక విలేకరులకు తెలుపగా పత్రికలలో సోమవారం వార్తను ప్రచు రించారు. బుధవారం విచారణకు వచ్చి ఇరిగేష్ డీఈ పిచ్చయ్య రైతులకు సమాచారం ఇవ్వకుండా చేపల చెరువు సొసైటీ సభ్యులకు మాత్రమే ఇచ్చి విచారణ చేశారు. ఇట్టి విషయంపై రైతులమైన మేము సమాచారం ఇవ్వలేదని అడడగా మీకెందుకు సమాచారం ఇవ్వాలని, మాపై దురుసుగా మాట్లాడి సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయారు. రైతుల బాధను పట్టించుకోకుండా చేపల కాంట్రాక్టర్ సొసైటీ సభ్యులకు మద్దతు ఇవ్వడం బాధాకరమైన విషయమని వాపోయారు. ఈ కార్యక్రమంలో రైతులు మేడి మల్లేష్, వడ్డే వెంకటయ్య, వంగూరి సోమ నరసయ్య, ఇటుకాల మహేందర్, వడ్డే మల్లేష్, వడ్డే రమేష్, పంది కిరణ్, మేడి రమేష్, ఈధుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 27న సంఘం మహాసభ

**మోత్కూర్ ప్రభాతవార్త:**



రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ మోత్కూర్ 21వ కార్యవర్గ సమావేశం బుధవారం సంఘ అధ్యక్షులు కంచర్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. సంఘం మహజన సభ మార్చి 27వ తేదీన జరుపుటకు నిర్ణయించినట్లు తెలిపారు. సంఘ గోదాం నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. సంఘంలో సభ్యత్వం పొందుటకు సంఘంకు రూ.1000 రుసుము చెల్లించి సభ్యత్వం పొందగలరని తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు పేలుపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, గుర్రం లక్ష్మి నరసింహ రెడ్డి, కారుపోతుల ముత్తయ్య, సామ పద్మారెడ్డి, దేవసరి రాములు, బండ పద్మ, బుష్పాక సుజాత, తాళ్లపల్లి స్వామి, సంఘ కార్యదర్శి కొనతం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పుకు గృహయజమానులు సహకరించాలి

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపల్ సిబ్బంది బుధవారం మోత్కూర్ పురపాలక సంఘ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్థంబాలు నాటుటకు మార్కింగ్ చేశారు. అదేవిధంగా రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా గృహ యజమానులు తమ గృహాలు తొలగించుకోవాల్సిందిగా మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# ఫణిగిరి గట్టు స్వామివారి హుండీ లెక్కింపు

**- రూ.1,18,838 జాతర ఆదాయం**

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని ఫణిగిరి గట్టుపై వేంచేసియున్న శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గట్టు వద్ద ఏర్పాటు చేసిన హుండీల లెక్కింపు బుధవారం నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా గట్టు వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే హక్కుగల రూ.30వేలు, తైబజార్ ద్వారా రూ.20 వేలు, భక్తుల హుండీ ద్వారా రూ.68,838లు ఆదాయం వచ్చింది. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తంగా రూ.1,18,838 ఆదాయం దేవస్థానానికి సమకూరినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. హుండీ సూపర్‌వైజర్ అధికారి కెవి.చలపతిరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నర్సింహాచార్యులు, స్థానాచార్యులు, దామోదరాచార్యులు, భక్తులు శ్రీనివాస్, గుండా రమేష్, సీత, కృష్ణ, రామకృష్ణ కంబాల శ్రీనివాస్, భద్రయ్యాచారి, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి బదిలీ

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ రెవిన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి బుధవారం నర్సాపురంకు బదిలీ అయ్యారు. హుజూర్‌నగర్ ఆర్డీవోగా జగదీశ్వర్‌రెడ్డి గత సంవత్సరం జూలైన బాధ్యతలు చేపట్టారు. ఆయన స్థానంలో హుజూర్‌నగర్ ఆర్డీవోగా నరాస్పూర్‌లో ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న వి.శ్రీనివాసులు బదిలీపై రానున్నారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఆర్డీవో బదిలీ జరిగింది.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని గోపాలపురంగ్రామంలో ఎంపిపి నిధుల నుండి వేసిన బోరు, మోటార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు మంచినీటి బోర్లను వేయనున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లావణ్య, స్పెషల్ ఆఫీసర్ కమలాకర్, మాజీ సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, దస్తగిరి, వెంకటేశ్వరరావు, ఆది నారాయణరెడ్డి, జైపాల్, రాంబాబురెడ్డి, భిక్షం, సోమయ్య, శ్రీను, కాంతయ్య, రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫేర్‌లతో విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల అవగాహన కలుగుతుంది




వలిగొండ (ప్రభాతవార్త): సైన్స్ ఫేర్‌లతో విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెరుగుతుందని న్యాయవాది కొండూరు బాలరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఫేర్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ.. సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కొనుగొన్న రోజు ఫిబ్రవరి 28న ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుతారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పర్యావరణ, అటవీ, గ్లోబల్ వార్మింగ్, చంద్రాయన్ అంతరిక్ష నమూనాలతో పాటు వివిధ సైన్స్



ప్రదర్శనలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించగా ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం థామస్ అబ్రహం, అనూప్, సాండ్రా, మహేష్, జేరిన్, మనూ, డార్లి, కావ్య, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నమిలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం

రాజాపేట (ప్రభాతవార్త): రాజాపేట మండలం నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న ఫిబ్రవరి 288వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అనేక సైన్స్ పరికరాలను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ.. సి.వి.రామన్ భౌతిక శాస్త్రంలో అద్భుత పరిశోధనలు చేసి, ప్రపంచ వైజ్ఞానిక రంగంలో మనదేశ కీర్తిబావుటాను ఎగురవేశారని, భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని, మన దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు అందుకున్నారని, అందుకే జాతీయ సైన్స్ దినోత్సవం



జరుపుకుంటున్నామని, విద్యార్థులందరూ సి.వి.రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సైన్స్ ఉపాధ్యాయులు భారతి, ప్రసూన కుమారి ముందుండి నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హసనొద్దీన్, శ్రీమతి, మల్లేశ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దర్జీలకు అండగా ఉంటాం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు (ప్రభాతవార్త): దర్జీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రపంచ టైలర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై, ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం దర్జీలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని, ప్రతి కుటుంబాలకు అండగా ఉంటామని, టైలర్లు దినదిన గండంగా జీవనం సాగిస్తున్నారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ప్రతి నిరుపేద కుటుంబానికి సాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ముందుగా టైలర్డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ



అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, మాజీ ఎంపీటీసీ ఎండి.జైనుదిన్, చింతల పని శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంతన, అంగడి ఆంజనేయులు, కర్రే అజయ్, కుక్క నర్సింహులు, ఎండి.బాబా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా బొంగోని ఉప్పలయ్య గౌడ్ నియామకం

రాజాపేట (ప్రభాతవార్త): రాజాపేట మండలం నర్సాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం మండల శాఖ అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. బుధవారం నియామక పత్రాన్ని హైదరాబాదులో జరిగిన మాజీ ప్రజాప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు మేడి శంకరయ్య అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్



రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎర్రగుంట లావణ్య జస్వంత్, ఎంఎ రహీం, రవీందర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రజాప్రతినిధుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని, ఎన్నుకున్నందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త): బుధవారం భూదాన్ పోచంపల్లి కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ సమావేశం స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ వెంకటేశం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ అధ్యక్షులు చిరందాస్ ధనంజయ్య హాజరైయ్యారు. ఈ సమావేశంలో జిల్లా డైరెక్టర్స్ యాదిరెడ్డి, మండల అధ్యక్షులు అమృతం అశోక్, వేముల వెంకటేశం, డాక్టర్ సీత భాస్కర్, సుధాకర్, రుద్రప్రభు, చెరు ఆనంద్, బండి రవి, సాంబిరెడ్డి, చిలివేరు అంజయ్య, శివ, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షునికి సభ్యులు అందరూ సన్మానం చేశారు.



## యాదాద్రి భువనగిరి వార్త

## తోట మల్లయ్యను పరామర్శించిన ఉపేందర్ రెడ్డి

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ తోట మల్లయ్యకు ఇటీవల బైపాస్ సర్జరీ కావడంతో ఈ విషయాన్ని తెలుసుకొని బుధవారం రోజున తన నివాసంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి వారిని పరామర్శించారు. వారి వెంట ఎగ్గిడి యాదగిరి, టీపీసీసీ ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కూరెళ్లలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా జి.అక్షత్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారిగా ఉప్పల తరుణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్, ఉపాధ్యాయులు గనగాని సత్తయ్య, బొడిగె బిక్షం, జోరుక మల్లేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

తుర్కపల్లి (ప్రభాతవార్త): తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సి.వి.రామన్ ఎఫెక్ట్ కనుకున్న సందర్భంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని మానవజాతి మనుగడ కోసం నిస్వార్థంగా సేవలు అందించిన శాస్త్రవేత్తలు యొక్క గొప్పతనాన్ని గూర్చి వివరించారు. పూలతో రీసైకిలింగ్ ఉత్పత్తులను, చిరుధాన్యాలు ఉపయోగించుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుందని, చిరుధాన్యాలు పండించడంలో క్రిమి సంహారక మందులు వాడనట్లయితే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, ప్లాస్టిక్‌తో తయారు చేయబడిన వస్తువులను వాడకుండా ఉండడం ఉత్తమం అని తెలియజేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రం అనేది మనిషి అంధకారం నుండి వెళ్లుర్లోకి నడిపించే సాధనమని అన్నారు. సైన్స్ అనగా సృజనాత్మకతను వెలికి తీసే సాధనమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్‌రావు, వెంకటాచారి, జరీనా భాను బేగం, శ్రీనివాస చారి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సైన్స్‌తోటే విజ్ఞానం పెంపొందుతుంది




**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

విద్యార్థులకు సైన్స్‌తోటే విజ్ఞానం పెంపొందుతుందని మాజీ సర్పంచ్, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సివి.రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్‌పట్ల అవగాహన కోసం ప్రయోగాలు, వివిధ అంశాలపై జరిగిన పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థులకు లయన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత కెమిస్ట్రీ అధ్యాపకుడు డాక్టర్ ముంద్రా ఆదినారాయణ జ్ఞాపకార్థం బహుమతులను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ విజ్ఞానంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు సైన్స్‌పట్ల అవగాహన పెంపొందించుకొని విజ్ఞానవంతులుగా, భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి జీలకర్రరామస్వామి, విశ్వనాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా, ఉల్లాసంగా దాచారంలో స్వపరిపాలన దినోత్సవం



**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం దాచారం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉత్సాహంగా, ఉల్లాసంగాఘనంగా జరుపుకున్నారు. మండల విద్యాధికారిగా కోట చందు, ప్రధానోపాధ్యాయులుగా గంధం దీక్షిత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాయిని సుధాకర్ మాట్లాడుతూ ఈ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో క్రమశిక్షణ, మంచి ఆలోచన, భావజాలాన్ని రేకెత్తించుటకు, విద్యార్థుల ప్రగతికి బాటలు వేయుటకు, భవిష్యత్‌లో ఉత్తమమైన పౌరులుగా రూపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య యాదవ్, యడవెల్లి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక అంశాలపట్ల అవగాహన పెంపొందించుకోవాలి



**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

శాస్త్ర సాంకేతిక అంశాలపట్ల అవగాహన పెంపొందించుకోవాలని సిఐ జి.చరమందరాజు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో సివి.రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ చరమందరాజు పాల్గొని మాట్లాడుతూ మానవ జీవిత మనుగడలో సైన్స్ ప్రాముఖ్యత ఎనలేనిదన్నారు. అలాగే నేటి సాంకేతిక యుగంలో సైబర్ మోసాలపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఆడ పిల్లల ఆత్మరక్షణ, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి.ముత్తయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణారావు, ఏఎస్ఐ రమేష్, డీన్ ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి విజయసంకల్ప బస్సుయాత్రను విజయవంతం చేయాలి



**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరిగే భారతీయ జనతాపార్టీ విజయ సంకల్ప బస్సుయాత్రను విజయవంతం చేయాలని బిజెపి సూర్యాపేట ఓబిసి జిల్లా అధ్యక్షులు అంబళ్ల నరేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయనపాల్గొని మాట్లాడారు. బిజెపి పార్టీ తలపెట్టిన విజయ సంకల్ప బస్సుయాత్ర హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని చిల్లేపల్లి వద్ద ప్రారంభమై గరిడేపల్లి మీదుగా హుజూర్‌నగర్ చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి నాగేశ్వర్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డితోపాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. కావున నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో గుండా గోపి, యల్లావుల సోమరాజు, ఉపేందర్, మురళి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.50 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామంలో బుధవారం ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన రూ.40లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు, రూ.10 లక్షలతో స్మశానవాటిక ప్రహరీగోడ నిర్మాణ పనులకు ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో వేపలసింగారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి, పంచాయితీ కార్యదర్శి మంత్రిప్రగడ గిరిజ, మండల పశు వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, కందూరి శ్రీనివాసరెడ్డి, కలకంద జయపాల్, ఆదినారాయణరెడ్డి, రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.






## ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

**మేళ్లచెరువు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగణపతిస్వామివారి ఆలయంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం సందర్భంగా గణపతి సహస్ర నామ అర్చనలు, పాలాభిషేకములు, పారాయణములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో ఘనంగా టైలర్స్ డే

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



నేరేడుచర్లలో బుధవారం టైలర్స్‌డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద టైలర్స్ మండల ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.కె.చాంద్‌బాషా ఆధ్వర్యంలో ఎస్‌కె.సైదులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరానికి రూ.12 వేలు ప్రతి టైలర్‌కు ఇస్తున్నారని, తెలంగాణలో కూడా సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టైలర్స్ జీవితాలు రాను రాను కనుమరుగైపోతున్నాయని వీలైనంత త్వరగా ఈ ప్రభుత్వం నుండి సబ్సిడి రుణాలు అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసచారి, రాజేష్, లతీఫ్, జోసెఫ్, పిల్లలమర్రి పుల్లారావు, నరేష్, సీనియర్స్ టైలర్స్ ఎస్‌కె.సిద్దయ్య, మైబెల్లి, వెంకటేశ్వరచారి, ఆనంద్, టైలర్స్ వర్కర్స్ లక్ష్మయ్య, కనకయ్య, ఎరమాద సైదులు, అంజయ్య, రవి, చిట్టిపోలు శ్రీను, ఎస్‌కె.రఫీ, దీకొండ వెంకన్న, కీర్తి, వెంకన్న, గంజి వెంకన్న, బాలసైదులు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

### - 24 మంది విద్యార్థులు గైర్హాజర్

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలలో భాగంగా బుధవారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభైనాయి. ఈ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పందన జూనియర్ కళాశాల, పొనుగోడులోని మోడల్‌పాఠశాల, గరిడేపల్లిలోని కస్తూరిబా పాఠశాలలకు చెందిన 263 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 24 మంది గైర్హాజర్ కావడంతో 239 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఛీఫ్ సూపరిండెంట్‌గా మాధవి, డిపార్ట్‌మెంటల్ అధికారిగా వీరయ్యతోపాటు మరో 13మంది సిబ్బందితో పరీక్షలు నిర్వహించారు. పరీక్షాకేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎస్ఐ రవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్త్ నిర్వహించారు.



# విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

విద్యార్థులు విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల ప్రత్యేక అభిరుచి పెంపొందించుకున్నట్లయితే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ మల్లయ్య, పాఠశాల డైరెక్టర ఎండీ నజీర్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ సైన్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్, ఆవిష్కరణల స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అవలంభిస్తూ శాస్త్రీయ సాధనాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. సైన్స్ అభివృద్ధి చెందడం వల్ల మానవ జీవితంలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. భారతదేశానికి చంద్రశేఖర్ వెంకట్రామన్ 1928 సంవత్సరంలో ఫిబ్రవరి 28వ తేదీన రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో పాటు భౌతికశాస్త్రంలో చేసిన కృషికి గుర్తుగా నోబెల్ బహుమతి వచ్చిందని అన్నారు. దీంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 సైన్స్‌డే జరుపుకుంటున్నామని అన్నారు. సైన్స్ అనేది మన జీవితాన్ని ఎంతో ప్రభావితం చూపుతుందన్నారు. నేడు



మానవుడు గ్రహాలపైన గాక చంద్రమండలం పైకి కూడా వెళ్లగలుగుతున్నాడని దీని అంతటికి సైన్స్ కారణమన్నారు. ప్రతిరోజు కొత్త ఆవిష్కరణలు జరుగుతున్నాయని వీటన్నంటికి సైన్స్ ప్రధాన కారణం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సోలార్ వ్యవస్థ పనిచేసే విధానం, రాకెట్ వ్యవస్థ, చంద్రయాన్, ఫ్రిడ్జ్, కూలర్‌తో పాటు పలు ప్రయోగాలు చేసి వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో సైన్స్ టీచర్లు ఈరోజీ, సంధ్య పాఠశాల ఉపాధ్యాయులు కోట వెంకటగోపాల్, సురేష్, సరిత అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**పెద్దవూర, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

పెద్దవూర మండలం చలకుర్తి గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కలకొండ శివ గత సంవత్సరంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతడికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును మృతుడి తండ్రి కలకొండ రామచంద్రుకు గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఐక్యమత్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ప్రతి సమస్యను తీరుస్తానని హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమావత్ శంకర్‌నాయక్, బైకాని లక్ష్మయ్యయాదవ్, గ్రామసర్పంచ్ లలిత వెంకటరెడ్డి, ఎంపీటీసీ గోదల నారాయణరెడ్డి,



ఉపసర్పంచ్ పిల్లి శంకర్, వార్డు మెంబర్లు, జిల్లా యూత్ సెక్రటరీ సల్లా హనుమంతరెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్‌రెడ్డి ముదిరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, జాజుల వెంకటేశ్వర్లు, నల్లగొండ గిరిబాబు, భాస్కర్‌రెడ్డి, సాంబిరెడ్డి, కొట్టె వెంకన్నయాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఉంగరాల శ్రీనివాస్, తుమ్మలపల్లి రంగారెడ్డి, మల్లేపలి నరేందర్, కలకొండ నాగార్జున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో రామ్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులందరూ సర్ సివిరామన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలు ఎంపీడీవో రాంరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి చంద్రశేఖర్ వెంకట్రామన్ 1928 సంవత్సరంలో ఫిబ్రవరి 28వ తేదీన రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో పాటు భౌతికశాస్త్రంలో చేసిన కృషికి గుర్తుగా నోబెల్ బహుమతి వచ్చిందని అన్నారు. దీంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 సైన్స్‌డే జరుపుకుంటున్నామని అన్నారు. సైన్స్ అనేది మన జీవితాన్ని ఎంతో ప్రభావితం చూపుతుందన్నారు. నేడు మానవుడు గ్రహాలపైన గాక చంద్రమండలం పైకి కూడా వెళ్లగలుగుతున్నాడని దీని అంతటికి సైన్స్



కారణమన్నారు. ప్రతిరోజు కొత్త ఆవిష్కరణలు జరుగుతున్నాయని వీటన్నంటికి సైన్స్ ప్రధాన కారణం అన్నారు. విద్యార్థులకు మంచి బోధన అందించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనయ్య, కొర్ర లోక్యానాయక్, జనార్దన్‌రెడ్డి, చంద్రయ్య, జగదీష్, దేవకుమార, సైదానాయక్, అశోక్‌కుమార్, కలమ్మ, నీరజ, లక్ష్మి, ఉపాధ్యాయులు సూర్యానాయక్, ఎబినైజర్ వెంకటేశ్వర్లు, అక్కిరెడ్డి అశోక్‌రెడ్డి, అజార్ అలీ, సీతారాం, సంపత్‌కుమార్, ఉమామహేశ్వరీ, సరస్వతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గెలిపించండి

## సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

భారతీయ జనతాపార్టీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం కొండమల్లేపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ సర్కార్ పది సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ ఫలాలను పేద ప్రజల అభ్యున్నతి కోసమే కృషి చేసిందని అన్నారు. మరొక్కసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోదీ నాయకత్వంలో అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ భారత ప్రధానమంత్రిగా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అందులో 370ఆర్టికల్‌న రద్దు చేసి కాశ్మీర్‌ను భారత దేశంలో కలిపిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. బీజేపీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్లమెంటు



ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి మోడీకి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేష్‌యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు బొడిగ సాంబశివగౌడ్, ఎంపీటీసీ చనగోని శివగౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పేర్ల జితేందర్, ఉపాధ్యక్షులు కుంభం యాదగిరిగౌడ్, పాక నగేష్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు భూతరాజ్ భరత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ కార్యవర్గ సభ్యుడు

**తుర్కపల్లి (ప్రభాతవార్త):**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి దాపూర్ గ్రామానికి చెందిన తీన్మార్ మల్లన్న మేనకోడలు స్వాతి వివాహ కార్యక్రమంలో బీజపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి పడాల శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి

**తుర్కపల్లి (ప్రభాతవార్త):**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన తీన్మార్ మల్లన్న మేనకోడలు స్వాతి వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువులో రాణించినప్పుడే ఉన్నత శిఖరానికి చేరుతారు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**

విద్యార్థులు పాఠశాలలో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించినప్పుడే తల్లిదండ్రులు ఆనందంతో పాటు అభివృద్ధి సాధ్యపడుతుందని స్వపరిపాలన ఎమ్మెల్యే బోయిని వైష్ణవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర పాఠశాలలో ఒక్కరోజు స్వపరిపాలన వేడుకలు రంగురంగుల దుస్తుల వేషధారణతో చూపరులను ఆకట్టుకుంటూ వివిధ హోదాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకరోజు సుపరిపాలన దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యేగా సన్నివేశంలో భాగంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశానని చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు ఆశ తమ బిడ్డలు మంచి మార్కులు సాధించి ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరుతున్నట్లు అన్నారు. మనమంతా కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకయ్య, హరికృష్ణ, భాస్కర్, కృష్ణవేణి, ఉద్యమ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒరుగంటి సత్యనారాయణ, కటకం వెంకటేశ్వర్లు, బోయిని లింగయ్య విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వీఆర్ఓకు గాయాలు

**మోత్కూర్ (ప్రభాతవార్త):**

మోత్కూరు మండలం అనాధపురం గ్రామం ఎస్సీ కాలనీ వద్ద టాటా ఏసీ ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం మీద ప్రయాణిస్తున్న పొడిచేడు వీఆర్‌వ పోతారబోయిన నరసయ్య కుడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం మోత్కూర్ రెవెన్యూ కార్యాలయంలో పని ముగించుకుని మోత్కూర్ నుండి పొడిచేడు స్వగ్రామానికి వెళ్తుండగా ఎస్సీ కాలనీ వద్ద ప్రమాదం జరిగింది. చికిత్స నిమిత్తం నల్గొండ ఆసుపత్రికి తరలించినట్లు మోత్కూర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



## రసూల్‌గూడెంలో చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ



**కట్టంగూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

కట్టంగూర్ మండలంలోని రసూల్‌గూడెం ప్రాథమిక పాఠశాల యందు బుధవారం స్థానిక స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలను బోధించారు.ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను మెమోంటోలతో సన్మానించారు. విద్యార్థిని, విద్యార్థులు తమకు కేటాయించిన విధంగా ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అయిటిపాముల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కక్కిరేణి భద్రీనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అనిత, ఉపాధ్యాయురాలు కె.కవిత, సిఆర్‌పి అంబర్ల సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్



**కట్టంగూర్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌లో విద్యార్థిని విద్యార్థులచే సైన్స్ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి స్మృతికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైన్స్ డే ప్రాముఖ్యత గురించి సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్టు గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థి విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనశాలను ప్రధానోపాధ్యాయులు సహచర ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి నూతన ఆలోచనలతో అద్భుతమైన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మొత్తం162 అంశాలకు సంబంధించిన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. 6నుండి10వ తరగతి గల విద్యార్థులు ప్రదర్శనను ఆసక్తికరంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు ఆర్.జ్యోతి,టి.సునంద, వి.పద్మావతి, కె.మేరీ, సుజాత,వి.పద్మజా,యస్.సునీత,జి.రోహిణి ఉపాధ్యాయులు కే.బాలరాజు,బి.చిన్నచంద్రయ్య. ఏ.రాజేందర్, యం.ఎ. గఫూర్,కే.నర్సింహారెడ్డి,బి.యాదగిరి,మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**మహబూబాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త**

మండలంలోని బాబునాయక్ తండాకు చెందిన రైతులు తమకు నకిలీ విత్తనాలు విక్రయించారని గత మూడు రోజుల క్రితం ధర్నా చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా వరి విత్తనాలు ఆర్.ఎన్.ఆర్ 15048 రకం విత్తనాలు నకిలీవని వారు మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డికి పిర్యాదు చేయగా ఈ మేరకు బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వరంగల్ నుండి శాస్త్రవేత్తలు వచ్చి వరి పోలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన తెది, వరి నారుపోసిన తేది, ఎరువుల వాడకం విషయాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కల కాడలను, వరి కంకులను పరిశీలించారు. సంబందిత నివేదికను వారం రోజుల్లోపు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ పరిశోధనలో వరి శాస్త్రవేత్త ప్లాంట్ బ్రీడర్ (ఆర్.ఎ.ఆర్.ఎస్ వరంగల్) శాస్త్రవేత్త బి.సతీష్‌చంద్ర, కెవికె మల్యాల కోఆర్డినేటర్ మాలతి, మహబూబాబాద్ డివిజన్ ఎడిఎ ఎం.లక్ష్మినారాయణ, ఎవో తిరుపతిరెడ్డి, రైతులు రాందాస్, సొంమ్లా, బాసు తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో బిజెపి విజయ సంకల్పయాత్ర



**డిండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

డిండి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్ర బుధవారం రోజున చేపట్టారు.ఈ సందర్భంగా సిర్పూరు శాసనసభ్యులు హరీష్‌బాబు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించి కేంద్రంలో మూడోమారు ప్రధానిగా నరేంద్రమోదీని చూడాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అమలుకానీ హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్‌రెడ్డి, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, స్థానిక ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ, మండలపార్టీ అధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు నూకల నర్సింహారెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, పోతెపాక సాంబయ్య, నక్క వెంకటేష్‌యాదవ్, సైదా, అంజియాదవ్, రాఘవ, సాయిగౌడ్, అమృత, అంజి, జింక తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో ఘనంగా సివి రామన్ జయంతి వేడుకలు



**డిండి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

సర్ సి.వి.రామన్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లిలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు సృజన, రమాదేవి, వేణు ఊపిరితీత్తుల పనితీరు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, చంద్రయాన్ 3 రాకెట్,గుండె పనితీరు, కిడ్నీల పనితీరు మొదలగు సైన్స్ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిట్స్ ను స్థానిక ప్రాథమిక పాఠశాల, ఎస్.వి.ఎస్ పాఠశాల విద్యార్థులు తిలకించి పులకించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, తిరుపతయ్య, జయరాజు, ప్రభావతి, లాల్ సింగ్, లెనిన్‌బాబు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

**నడిగూడెం, ఫిబ్రవరి28, ప్రభాతవార్త :**

స్థానిక శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించా. ఈ సందర్భంగా సైన్స్ ప్రదర్శనలో 60 మంది విద్యార్థులు వివిధ విభాగాలకు సంబంధించిన ప్రయోగాలను ఏర్పాటు చేశారు. వాటర్ సైకిల్ సిస్టం, మానవ శరీరంలో అవయవాల పనితీరుపై ఏర్పాటు చేసిన లైఫ్ సైకిల్ ప్రదర్శన ఆకట్టుకుంది. వీటితో పాటు త్రిడి హాలోగ్రామ్, రోబో, రాకెట్, కేటీఎం, లిఫ్ట్, లైట్‌హౌస్, తృణధాన్యాలతో ఏర్పాటు చేసిన ఆకృతులు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ సులోచన మాట్లాడుతూ .. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకథను వెలికి తీసేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**చండూరు,28ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

స్థానిక సన్‌షైన్ పాఠశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ భారత రత్న, నోబెల్ బహుమతి గ్రహీత సివిరామన్ ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్టును కనుగొని శాస్త్ర ప్రపంచాన్ని అబ్బుర పరిచిన రోజని, ఈ సందర్భంగా అందరికీ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేశారు.విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టు నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీటిని పాఠశాల విద్యార్థులు వీక్షించి విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, సైన్స్ ఉపాద్యాయులు వినయ్, రవి, కేశవ్,దేవేందర్ ,సహోపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే

**దేవరకొండ,28ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండలంలోని కట్టకొమ్ము తండా, గడ్డి లచ్చుతండా,(కొర్రతండా గ్రామ పంచాయతీ) ముదిగొండ, జరుపుల తండా, పత్‌లావా తండా, పడమటి తండా, బండమీది తండా(శక్రుతండా గ్రామపంచాయతీ)గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థానలు చేయనున్నట్లు ఎమ్మెల్యే బాలు నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**దేవరకొండ,28ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

మండలంలోని తెలుగుపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో బుధవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ గ్రామం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నల్లగాసు జాను యాదవ్, ముక్కమల్ల వెంకటయ్యగౌడ్, శిరందాస్ కృష్ణయ్య, జాల నరసింహారెడ్డి, కొర్ర రామ్‌సింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,సిరాజ్‌ఖాన్; రుక్మారెడ్డి, వెంకటేశ్వర్‌రావు,మాజి సర్పంచ్ యాదయ్య, మాజి ఎంపిటిసి వెంకటయ్య, అంబేద్కర్, సుభాష్, మహేందర్, అజయ్,లింగం,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అభినందించిన బిసిటియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు

ప్రభాతవార్త-సుబేదారి: వరంగల్ నగరంలోని ప్రభుత్వ ప్రైమరి పాఠశాల రైల్వే గేటులో సైన్స్ ఎగ్జిబీట్‌లను ప్రదర్శించిన చిన్నారులను బీసీటీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి అభినందించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహులు పర్యవేక్షణలో బుదవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైమరి పాఠశాల స్థాయిలోని చిన్నారులను సైన్స్ పట్ల అవగాహన పెంచుతున్న ఉపాధ్యాయులు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయినిలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

## 692 మంది గైర్హాజరు

**నల్లగొండ అర్బన్,ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్యన నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించారు. నిమిషం నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకులు పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మొత్తం 14944 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 14252 మంది విద్యార్థులు హాజరయ్యారు. జనరల్ ఇంటర్ మొదటి సంవత్సరంలో ఇంగ్లీష్ 12,235 మంది, ఒకేషనల్‌లో 2017 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. మొదటి సంవత్సరం ఇంగ్లీషులో మొత్తం 692 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జనరల్‌లో 479 మంది విద్యార్థులు, ఒకేషనల్‌లో 213 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతోపాటు చీఫ్ సూపరింటెండ్, 50 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు పరీక్షను పర్యవేక్షించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ తెలిపారు. ఉదయం 9 గంటల తర్వాత పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులను అధికారులను అనుమతించలేదు.



# విశ్వకర్మ పథకంపై ప్రజలకు అవగాహన పెంచాలి

## దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** విశ్వకర్మ పథకం నిరంతర ప్రక్రియ అని ఆ దిశగా గ్రామీణ, మున్సిపాలిటీలలో ప్రజలను చైతన్యం పర్చి వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ పథకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామీణ, మున్సిపాలిటీలో మిగిలిన దరఖాస్తులు త్వరగా పరిశీలన చేసి తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంఒల పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి.సీతారాం, ఎంఎస్ఎంఈ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, డీపీఓ సురేష్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, పాలకవర్గ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులను తెలుసుకున్నారు. రాబోయే 25 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభాకు అనుగుణంగా వారికి మౌళిక సదుపాయాలను కల్పిస్తూనే భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలన్నారు. హైదరాబాద్‌లో ఏ స్థాయిలో సదుపాయాలు కల్పిస్తున్నారో ఆ స్థాయిలో ఈ ప్రాంత ప్రజలకు సదుపాయాలను కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రధానంగా వైద్యం, విద్యుత్, తాగునీరు ఇతర మౌళిక సదుపాయాల కల్పన కోసం సుదీర్ఘంగా సమీక్షించారు. ఆస్పత్రిలో సరిపడా సిబ్బంది, వైద్యులు లేరని, సరిపడ మందులు సైతం లేవని ఎమ్మెల్యే దృష్టికి వైద్యులు తీసుకురాగా సమస్యను పరిష్కరిస్తానన్నారు. విద్యుత్ సమస్యపై సుదీర్ఘంగా సమీక్షించారు. విద్యుత్ పనులు చేపట్టిన సమయంలో స్తంభాల మార్పిడి తదితర అంశాలను వేగవంతంగా చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను పాలకవర్గం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. చౌటుప్పల్‌కు 6 ఎంఎల్‌డి వాటర్ సప్లై మంజూరు ఉన్నా ప్రస్తుతం 2 ఎంఎల్‌డి తా గునీటిరు వస్తుందని, దీంతో నీటి కొరత నెలకొందన్నారు. మిషన్ భగీరథ కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి చౌటుప్పల్‌కు పూర్తి స్థాయిలో నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకున్నారు. వేగవంతంగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, విద్యుత్, మున్సిపల్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిగ్భ్రాంతి

## -మరణించిన కుటుంబాలను ఆదుకుంటాం

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించండి.. మంత్రి ఉత్తమ్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** మోతె మండలం జాతీయ రహదారిపై ప్రమాద ఘటనపై మంత్రి ఉత్తమ్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, ఎస్పీ రాహూల్‌హెగ్డేలను ఆదేశించారు. మృతిచెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

# అధికారుల కట్టు కథల "కృష్ణ కృష్ణా"

**మర్రిగూడ, 28ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

మండలంలోని ఎర్రగడ్డలపల్లి, తమ్ముడపల్లి, తిరుగండ్ల పల్లి, ఎరుగండ్లపల్లి గ్రామాలకు సరఫరా అవుతున్న కృష్ణా నీటిపై సంబంధిత శాఖల అధికారులు గత 10 రోజులుగా వాటర్ గ్రిడ్ కట్టు కథలు చెబుతూ వాటర్‌గ్రిడ్, భగీరథ, ట్రాన్స్‌కో సంబంధిత శాఖల అధికారులు ఈ గ్రామాలకు కృష్ణా నీరు సరఫరా అంతరాయంపై నిర్లక్ష్యధోరణిలో సమాధానం చెబుతూ గత10, 15 రోజులుగా ఎర్రగడ్డలపల్లి, తమ్ముడపల్లి, తిరుగండ్ల పల్లి, ఎరుగండ్లపల్లి గ్రామాలకు సరఫరా అవుతున్న నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 18గంటల కరెంటు వాటర్ గ్రిడ్ సంబంధిత అధికారులు సరైన పద్ధతిలో కరెంటు సరఫరా కావడంలేదని అంటున్నారు. భగీరథ అధికారులు ,కిందిస్థాయి సిబ్బంది మాత్రం నిద్రావస్థలో ఉంటూ ఎలాంటి చర్యలు చేపట్టకుండా వాటర్‌గ్రిడ్‌పై నెట్టివేస్తున్నారు. పైగా వారు సరఫరా చేయకపోవడంవల్లనే ఈ గ్రామాలకు నీరు అందడం లేదని భగీరథ అధికారులు వెలిబుచ్చుతున్నారు.ఐతే 18గంటల కరెంటును రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అందిస్తున్నామని కరెంటు నియంత్రణ సమస్యలు ఏవైనా ఉన్నట్లైయితే వాటర్ గ్రిడ్, బగీరథ డిపార్ట్‌మెంట్ వారు, అధికారులు నియంత్రించే భాద్యత వారిదేనని ట్రాన్స్ కో అధికారులు వెల్లడించారు.ఏది ఏమైన వేసవి సమీపించడంతో ఎర్రగడ్డలపల్లి , తమ్ముడపల్లి, తిరుగండ్ల పల్లి,ఎరుగండ్లపల్లి గ్రామాల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణం అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించి కృష్ణా నీరును సవ్యంగా సరఫరా చేయాలని, లేనిచో జిల్లా ఉన్నతాధికారులకు, అదేవిధంగా సంబంధిత రాష్ట్రమంత్రికి ఫిర్యాదు చేస్తామని ఆయా గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# కళ తప్పిన పల్లె సీమలకు కాంగ్రెస్ పాలనలో పునర్వైభవం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

గత బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిలో వెనుకబాటుకు గురై కళ తప్పిన గ్రామీణ ప్రాంతాలు నేడు కాంగ్రెస్ పాలనలో పునర్వైభవం చేకూరుతుందని పాలకీడు ఎంపిపి భూక్యా గోపాల్ అన్నారు. బుధవారం మండలంలోని కోమటికుంట గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నుండి మంజూరైన రూ.10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డుపనులను జడ్‌పిటిసి మాలోతు బుజ్జిమోతీలాల్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో నిధులు మంజూరు కాగా పనులు చేపట్టామన్నారు. ఇటీవల పాలకీడు మండలానికి రూ.3 కోట్లు మంజూరు చేయించగా ఆయా గ్రామాలలో సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు శరవేగంగా చేపడుతున్నామన్నారు. నిధులు మంజూరు చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కు మండలప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతుమోతీలాల్‌నాయక్, ప్రత్యేక అధికారి, మండల తహసిల్దార్ శ్రీదేవి, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు గొరె శ్రీనివాస్‌యాదవ్, బిసిసెల్ తోడేటి శ్రీనివాస్‌యాదవ్, మేకల నాగరాజు యాదవ్, సుబ్బు, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, బుచ్చయ్య, వడిత్య, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ స్ఫూర్తితోనే బెల్టు షాపుల మూసివేత : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

మునుగోడు నియోజవర్గంలోని గ్రామాల్లో మద్యం బెల్టు షాపులను మూసివేయడం కోసం తాను సేవాలాల్‌ను స్ఫూర్తిగా తీసుకున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గిరిజన అభివృద్ధి శాఖ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘంల ఆధ్వర్యంలో నారాయణపురంలో బుధవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కాలంలోనే అహింసా పద్ధతి గురించి సమాజానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి సేవాలాల్ అన్నారు. జంతు బలి లాంటి మూఢ నమ్మకాలను, మత్తు పానీయాలకు బానిసలవుతున్న ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎన్నో ఉద్యమాలను నిర్వహించారన్నారు. గత ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా మార్చిందే కానీ గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయలేదన్నారు. గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ప్రతి కులానికి ఒక భవనం కడతానన్న కేసీఆర్ వారి సంక్షేమాన్ని విస్మరించి అతడు మాత్రం వేల ఎకరాల్లో ఫామ్ హౌజ్ కట్టుకున్నాడన్నారు. ఫామ్ హౌజ్ చుట్టూ అందమైన రోడ్లు వేసుకున్నాడు కానీ గిరిజన తండాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. వచ్చే ఏడాది సేవాలాల్ జయంతి వేడుకలను 2 వేల మంది గిరిజనులతో కలిసి నిర్వహిస్తామన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, చౌటుప్పల్ ఎంపిపి తాడూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గిరిజనులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

చిట్యాల రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు లోకాస్ట్ - నోకాస్ట్ తో తయారు చేసిన వివిధ ప్రయోగాలను ప్రదర్శించారు. భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు మహేశ్వరం నీరజ సైన్స్ క్విజ్ పోటీలు, వైజ్ఞానిక రంగంలోని వివిధ అంశాలపై ఉపన్యాస పోటీ నిర్వహించారు. అలాగే విద్యార్థులతో సామాజిక రుగ్మతలకు చెందిన స్కిట్స్ నిర్వహించారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్. యాదయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని, సివి రామన్ రూ.200లతోనే ఆనాడు పరికరాలు సమకూర్చుకుని ప్రయోగాలు చేసి భారతదేశం గర్వపడేలా , సైన్స్ రంగంలో నొబెల్ బహుమతి సాధించాడని, విద్యార్థులు సివి రామన్



లాగా పట్టుదలతో కృషి చేసి తాము ఎంచుకున్న రంగంలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ కుమారి, నర్సింహ్మా, పెరుమాళ్ళ ఆనంద్, సూర్య ప్రకాష్, పొట్టబత్తుల రామకృష్ణ, బి. ఆర్. రాజు, శీలం మధుసుధన్, విద్యార్థులు జోగు శ్రీజ, సిరిపంగి సిద్ధు, గుత్తా పౌర్ణమి, కొంపెల్లి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి జీవనాధారం విజ్ఞాన శాస్త్రం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మానవాళి జీవనాధారం విజ్ఞానశాస్త్రం, దీనిని అవపోసన పట్టుకుని విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు ఆద్యం పోయాలని ఓక్‌ట్రీ పాఠశాల చైర్మన్ గింజల నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలను, ప్రయోగాలను ఆయన పాఠశాల అధ్యాపకులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాకుండా అన్ని రంగాలలో తమ ప్రతిభను పెంపొందించుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తమ తమ ప్రయోగాలను, నమూనాలను తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మంగారెడ్డి, ప్రిన్సిపల్ రాజలక్ష్మి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లేష్‌ను పరామర్శించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



చిట్యాల మార్కెట్ కమిటీ మాజి డైరెక్టర్ బొబ్బలి మల్లేష్ ఇటీవలి గుండె చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుపుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో చక్రస్నానం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రుక్మిణ సత్యభామ సమేత శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి చక్రస్నానం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణల మధ్య చక్రస్నానఘట్టం విశిష్టతను వివరిస్తూ కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారి పుష్కరిణిలో చక్రస్నాం ఘట్టాన్ని భక్తులు అధిక సంఖ్యలో హాజరయి తిలకించారు. కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దంపతులు, కార్యనిర్వహణాధికారి నాగిరెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గౌరయ్య మృతదేహానికి ప్రముఖుల నివాళి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివశెట్టి గౌరయ్య మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. బుదవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసిబి వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, టిపిసిసి నాయకులు దైద రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినర్సింహులు వేర్వేరుగా గౌరయ్య మృతికి సంతాపాన్ని ప్రకటించి, తన కుమారులు సుశాంత్, జయంత్, జశ్వంత్‌లను ఓదార్చి పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ మోసీన్, ఎంపిటిసి సభ్యురాలు దుబ్బ పద్మ కుమారస్వామి, మాజీ సర్పంచి ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ రాచకొండ కృష్ణయ్య, మాజీ ఎంపిటిసిలు బండ కృష్ణయ్య, బండ గిరిజఅంజయ్య, ఎద్దులపురి కృష్ణ, వివిధ పార్టీల నాయకులు పంతంగి రంగారావు, బత్తుల మల్లేస్ గౌడ్, బొమ్మిడి సంజీవరెడ్డి, కామాటి లింగయ్య, దోర్నాల రామచంద్రం, బండ లింగస్వామి, బుస్సు మధుసూదన్, చెరుకు అంజయ్యగౌడ్, బీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, వరకాంతం అంజిరెడ్డి, బొడిగె సైదులు, గరిషె చిట్టిబాబు, కుంభం భాషయ్య, జిల్లా యాదయ్య, నమ్ముల కిరణ్, నక్కెర్తి శ్రీనివాస్, ఎండి జబ్బార్, పంతంగి వెంకటేష్, బత్తుల వెంకటేష్, సీమ లింగయ్య, మిద్దెల మధు, కాసర్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి తమ పాత్రలను చక్కగా పోషించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బి. కృష్ణమూర్తి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు బి. యాదయ్య, వి. రాంమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:




చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా బాధ్యతులు నిర్వహించి తమ పాత్రలను చక్కగా పోషించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి పాఠాలు బోదించారు. ఒక్క రోజు హెచ్‌ఎంగా మహేంద్ర, సిఎంగా కార్తీకేయ, డిప్యూటీ సిఎంగా పూజిత, విద్యాశాఖ మంత్రిగా లావణ్య, ఎమ్మెల్యేగా అశ్విన్ కుమార్, జిల్లా కలెక్టర్‌గా అంజి, జిల్లా విద్యాధికారిగా ఝాన్సీ, విద్యా కమిటి చైర్మన్‌గా గణేష్, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు డి. స్వామి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. కె. లతీఫ్, ఏ. నాగయ్య, కె. కృష్ణ, ఎస్. వెంకటాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

చిట్యాల, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:

మున్సిపాలిటీలోని ఆక్సఫర్డ్ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలను తయారుచేసిన పరికరాలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, డైరక్టర్ బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం నమ్ముల ఆనంద్ కుమార్, బత్తుల కన్నయ్య, పెద్ది పద్మ, షమీమున్నిసాబేగం, యాకారి యాదయ్య, ఎస్. జ్యోతి, స్వాతి, సుధారాణి, ధనలక్ష్మి, రమాదేవి, జుబేదా, ఆసియా, మౌనిక, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## సివి రామన్‌కు ఘన నివాళులు

చిట్యాల, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:




జాతీయ వైజ్ఞానిక దినోత్సవ సందర్భంగా స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పాఠశాల ప్రదానోపాధ్యాయులు కె. కరుణాకర్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక వైధ్యాధికారి తహాశీల్దార్ కృష్ణ హాజరయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు బి. మధుమతి, వై. రాధిక, ఏ. పద్మజ, పి. వనజ, విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.

## గౌరయ్య మృతదేహానికి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు శివశెట్టి గౌరయ్య మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ బుధవారం ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆ గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్ళి గౌరయ్య మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు, బంధువులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. మృతుడి కుమారులను పరామర్శించి ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీకి గౌరయ్య చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచి ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు దుబ్బ పద్మకుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు బండ కృష్ణయ్య, బండ గిరిజఅంజయ్య, నాయకులు పంతంగి రంగారావు, బత్తుల మల్లేస్ గౌడ్, దుబ్బ కుమారస్వామి, బత్తుల సత్తయ్య, బుస్సు మధుసూదన్, వరకాంతం అంజిరెడ్డి, చెరుకుస్వామి, అన్నెబోయిన రమేష్, నమ్ముల కిరణ్, దొంతరబోయిన శ్రీకాంత్, గోపగోని లింగస్వామి, ఎండి జబ్బార్, నక్కెర్తి శ్రీనివాస్, రెడపాక యాదయ్య, మిద్దెల మధు, కాసర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

